# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 158 | శుక్రవారం 06 -06 -2025 | పేజీలు : 12 | వెల - 3


# అనంతవరంలో మొక్కలు నాటిన సీఎం

## నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం



- అమరావతిలో వెయ్యి మంది విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు, ఈ ఏడాది ఐదు కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే ప్రభుత్వ ధ్యేయమన్న సీఎం
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి
- గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పచ్చదనం తగ్గిందంటూ చంద్రబాబు విమర్శ

వివరాలు 2లో

# బెంగళూరులో విషాదం...

## మృతుల్లో ఎక్కువ మంది యువతే




- బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట
- ఘటనలో 11 మంది మృతి, 47 మందికి తీవ్ర గాయాలు
- మృతుల్లో 13 ఏళ్ల బాలికతో సహా ఎక్కువ మంది యువతే
- నిర్వాహకుల నిర్లక్ష్యం, భద్రతా వైఫల్యమే కారణమని ఆరోపణలు
- మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించిన సీఎం సిద్ధరామయ్య

2లో



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన ఆనందం అభిమానులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. నిన్న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన విజయోత్సవ వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది.

## రాష్ట్రంలో మరో 11 కొవిడ్ కేసులు



రాష్ట్రంలో మరో 11 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. కర్నూలులో గురువారం ఒక్కరోజే నలుగురికి, నెల్లూరు జిల్లాలో ఆరుగురికి కరోనా పాజిటివ్‌గా గురువారం నిర్ధారణ అయింది. విశాఖ కేజీహెచ్‌లో మరో కేసు నమోదయింది. నెల్లూరు జీజీహెచ్‌లో బుధవారం ఆరుగురికి కొవిడ్ పరీక్షలు నిర్వహించారు.

# డీజిల్ మాఫియా!



- పురుషోత్తపల్లిలో బయోడీజిల్ బంక్
- బయోడీజిల్ పేరుతో బంక్ ఏర్పాటు
- యానాం తదితర ప్రాంతాల నుంచి దిగుమతి
- ప్రత్యేకంగా హెచ్‌పీ స్టిక్టర్ ఒక ట్యాంకర్
- బయట లీటర్ రూ.96.. ఇక్కడ రూ.75
- పురుషోత్తపల్లి కేంద్రంగా సాగుతున్న దందా

2లో



నంద్యాల ప్రతినిధి. జూన్ 05 .పల్లె వెలుగు

# సమస్యల బస్టాండ్.!

## - పట్టించుకోని అధికారులు

- అధ్వాన్నంగా త్రాగు నీరు, మూత్రశాలలు
- చినుకు పడితే బురదమయంగా ఆర్టీసీ బస్టాండ్
- వసతులు కల్పించాలని వాపోతున్న ప్రయాణికులు
- లక్షలలో ఆదాయం ఉన్నా అభివృద్ధి శూన్యం

2లో

# నిజామాబాద్‌లో కవిత.. కనిపించని సందడి

## సీహెచ్ కొండూర్‌లో లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

బీఆర్ఎస్‌లో ధిక్కార స్వరాన్ని వినిపిస్తున్న ఎమ్మెల్సీ కవిత.. గురువారం సొంత జిల్లా నిజామాబాద్‌లో పర్యటించారు. ఆమె నిజామాబాద్‌కు వచ్చిన ప్రతీసారి హడావుడి చేసే గులాబీ నేతలు, శ్రేణులు ఈ సారి దూరంగా ఉన్నారు. ఆమెను బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఎవరూ కలవలేదు. గతంలో జిల్లాకు వచ్చి న ప్రతీసారి కవిత ఇంటితో పాటు కార్యాలయం వద్దకు భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు వచ్చేవారు. ఈ సారి జాగ ృతి కార్యకర్తలు మాత్రమే కవిత వెంట ఉన్నారు. జిల్లాలోని నందిపేట మండలం సీహెచ్ కొండూర్‌లోని శ్రీరాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం



2లో

# 34 ఏళ్ల హెరిటేజ్ ప్రస్థానం..

## వేడుకలకు హాజరైన మంత్రి నారా లోకేశ్







హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ 34వ ఆవిరావే దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన సంస్థ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతను కొనియాడారు. రైతుల సాధికారతకు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో హెరిటేజ్ ఫుడ్స్ పోషిస్తున్న పాత్రను ప్రశంసించారు. హెరిటేజ్ ఫుడ్స్ ఆవిరావే దినోత్సవంలో పాల్గొనడం తనకు గర్వకారణంగా ఉందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. దార్శనికుడైన చంద్రబాబు నాయుడు స్థాపించిన ఈ సంస్థ, రైతులను శక్తివంతం చేయడంలోనూ, వినియోగదారులకు నాణ్యమైన

- హెరిటేజ్ ఫుడ్స్ 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక అతిథిగా పాల్గొని ప్రసంగించిన ఏపీ మంత్రి
- సంస్థ వ్యవస్థాపకులు చంద్రబాబు దార్శనికతను కొనియాడిన లోకేశ్
- హెరిటేజ్ ఫుడ్స్ 34 ఏళ్ల ప్రస్థానంపై నారా బ్రాహ్మణి సంతోషం

2లో

# ఉల్టా...పల్టా

2లో




- జీవీఎంసీలో తారుమారైన అధికార, ప్రతిపక్ష హోదాలు
- నేడు కౌన్సిల్ సమావేశం
- మేయర్‌గా పీలా ఎన్నికైన తర్వాత ఇదే మొదటి సమావేశం
- వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను ఎండగట్టాలని కూటమి యోచ నైట్‌ఫుడ్‌కోర్ట్, ఆస్తిపన్ను తగ్గింపు హామీపై నిలదీయాలని వైసీపీ నిర్ణయం
- కూటమిలోనే కొందరు సభ్యులు విపక్షంగా వ్యవహరించే అవకాశం
- 27 అంశాలతో అజెండా
- టేబుల్ అజెండాగా మరికొన్ని...


జీవీఎంసీ సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగనున్నది. మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైన తర్వాత జరుగుతున్న తొలి సమావేశం కావడం, అంతేకాకుండా కౌన్సిల్‌లో ఇంతవరకూ విపక్షంగా ఉన్న కూటమి అధికారపక్షంగా, అధికారపక్షమైన వైసీపీ విపక్షంగా

# నెత్తురోడిన రోడ్లు!

- 3 వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురి దుర్మరణం
- కొండగట్టు వద్ద కారును ఢీకొట్టిన వ్యాన్
- మెదక్ జిల్లాలో బైక్‌ను ఢీకొన్న కారు
- ఖమ్మంలో ద్విచక్రవాహనం పైకి లారీ
- పెద్దపల్లి జిల్లాలో బైక్‌పైకి దూసుకెళ్లిన లారీ
- మృతుల్లో రెండు జంటలు, తండ్రీకొడుకు

2లో





పెళ్లి జరగాల్సిన ఇంట్లో రోడ్డు ప్రమాదం విషాదం నింపితే.. మరో రోడ్డు ప్రమాదంలో కాలేజీ ఫీజు కట్టేందుకు బయలుదేరి విద్యార్థి, అతడి తండ్రి మ ృత్యువాతపడ్డారు. మరో ఘటనలో బంధువుల ఇంట్లో వేడుకకు హాజరయ్యేందకు బైక్‌పై వెళుతూ దంపతులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణంపాలైతే, ఇంకోచోట.. ఓ వివాహానికి హాజరయ్యేందుకు వెళుతూ ప్రమాదం బారిన పడి భార్యాభర్తలు మ ృతిచెందారు. ఇలా గరువారం మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతిచెందారు.

# అనంతవరంలో మొక్కలు నాటిన సీఎం




-మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేడు (జూన్ 5) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అనంతవరం ఏడీసీఎల్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. వెయ్యి మంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరావతిలో నేడు చేపట్టిన ఈ కార్యక్రమం ఒక చరిత్ర సృష్టించబోతోందని అన్నారు.

**ఒకే రోజు కోటి మొక్కలు, ఏడాదికి ఐదు కోట్లు లక్ష్యం**

ఈరోజు ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని, ఈ సంవత్సరం మొత్తంగా ఐదు కోట్ల మొక్కలు నాటాలనేది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "ఈరోజు మీరు చేసిన కార్యక్రమం అమరావతిలో ఒక చరిత్ర సృష్టించబోతుంది. మన మిత్రులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు ఒక కోటి చెట్లను నేడు నాడుతున్నాం. ఈ సంవత్సరం ఐదు కోట్ల మొక్కలు నాటబోతున్నాం" అని వివరించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం (గ్రీన్ కవర్) సాధించడమే అంతిమ లక్ష్యమని, ఇది సాకారమైతే దాని ప్రభావం ఎంతో గొప్పగా ఉంటుందని, ఈ విషయంలో దేశానికే కాకుండా ప్రపంచానికే మనం ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.

**పర్యావరణ దినోత్సవం ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన**

1972 నుంచి జూన్ 5వ తేదీన ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేస్తూ, ఈ ఏడాది 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి' (%జుఅఆ ా్రశ్రీఖర్అఆ ాశీశ్రీశ్రీఛ్అశీఅ%) అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించి, రీసైకిల్ వంటి పద్ధతుల ద్వారా దానిని ఎలా ఉపయోగించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన పెంచడమే దీని ఉద్దేశమని చంద్రబాబు అన్నారు.

**రాష్ట్రంలో పచ్చదనం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్ ప్రణాళిక**

ప్రస్తుతం రాష్ట్రంలో 36,742 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉందని, ఇది రాష్ట్ర మొత్తం విస్తీర?ంలో 22.96 శాతం అని చంద్రబాబు తెలిపారు. "మన రాష్ట్రానికి ఒక పెద్ద అడ్వాంటేజ్ ఏంటంటే, రాయలసీమలో నల్లమల అడవులు ఉన్నాయి. రాయలసీమలో హార్టికల్చర్ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతోంది. దీనివల్ల మైదాన ప్రాంతాల్లో కూడా చెట్లు పెరుగుతున్నాయి, పచ్చదనం వృద్ధి చెందింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం గ్రీన్ కవర్ 30.05 శాతంగా ఉందని, దీనిని 50 శాతానికి తీసుకెళ్లడమే అందరి లక్ష్యమని పునరుద్ఘాటించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లు నాటడంపై అవగాహన లేకుండా వ్యవహరించిందని, కేవలం ఫోటోల కోసమే మొక్కలు నాటి వదిలేసేవారని విమర్శించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా చెట్ల పెంపకంపై శ్రద్ధ చూపలేదని, చెట్ల వల్ల ఉపయోగం తెలియక నరకడానికే ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# బెంగళూరు విషాదం...

మొదటి పేజి తరువాయి

భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 47 మంది గాయపడ్డారు. ఈ ఘటన యావత్ క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.

**మృతుల్లో ఎక్కువ మంది యువతే** ఈ దుర్ఘటనలో మరణించిన వారంతా 40 ఏళ్ల లోపు వారే కావడం గమనార్హం. వీరిలో 13 ఏళ్ల బాలిక అత్యంత పిన్న వయస్కురాలు. ముగ్గురు టీనేజర్లు, 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న ఆరుగురు ఈ ఘటనలో ప్రాణాలు విడిచారు. మృతులను దివ్యాంశి (13), దొరేశ (32), భూమిక్ (20), సహన (25), అక్షత (27), మనోజ్ (33), శ్రావణ్ (20), దేవి (29), శివలింగ (17), చిన్మయి (19), ప్రజ్వల్ (20)గా గుర్తించారు. వీరంతా తమ అభిమాన జట్టు విజయాన్ని ఆస్వాదించడానికి స్నేహితులతో కలిసి వచ్చారు. వీరిలో చాలా మంది బెంగళూరు నగరానికి చెందినవారు కాగా, కొందరు ఇతర జిల్లాల నుంచి కూడా తరలివచ్చారు.

**నిర్లక్ష్యమే కారణమా?** అత్యుత్సాహంతో ప్రారంభమైన సంబరాలు, క్షణాల్లో విషాదంగా మారడానికి భద్రతా ఏర్పాట్ల వైఫల్యమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. హడావుడిగా చేసిన ఏర్పాట్లు, సరైన ప్రణాళిక లేకపోవడం, అంచనాలకు మించి అభిమానులు తరలిరావడం ఈ దుర్ఘటనకు దారితీశాయని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం విధానసౌధలో జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం కూడా విమర్శలకు తావిస్తోంది. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధానసౌధ వద్ద వీఐపీల భద్రతకు పెద్ద సంఖ్యలో పోలీసులను కేటాయించడంతో, లక్షలాదిగా తరలివచ్చిన అభిమానులను నియంత్రించడానికి చిన్నస్వామి స్టేడియం వద్ద పరిమిత సంఖ్యలోనే పోలీసులు అందుబాటులో ఉన్నారు. స్టేడియం సామర్థ్యం సుమారు 35వేలు కాగా, మూడు లక్షలకు పైగా జనం గుమిగూడినట్లు సమాచారం. వాస్తవానికి, భద్రతా కారణాల దృష్ట్యా విజయోత్సవ ర్యాలీకి బెంగళూరు పోలీసులు అనుమతి నిరాకరించినట్లు తెలిసింది. అయినప్పటికీ, కరా?టక రాష్ట్ర క్రికెట్ సంఘం, జట్టు నిర్వాహకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 3.14 గంటల సమయంలో హెచ్చరికలు ఉన్నప్పటికీ, ఆర్సీబీ యాజమాన్యం విజయోత్సవ ర్యాలీని ధృవీకరిస్తూ, ఉచిత పాసులను ప్రకటించింది. దీంతో స్టేడియం వద్దకు అభిమానులు వెల్లువెత్తారు. ప్రవేశం ఎలా ఉంటుందనే దానిపై స్పష్టత లేకపోవడం, 'ముందు వచ్చిన వారికి ముందు' ప్రాతిపదికన అనుమతిస్తారనే వార్తలు వ్యాపించడంతో పరిస్థితి అదుపుతప్పింది. కొందరు గేట్లు ఎక్కడానికి ప్రయత్నించగా, మరికొందరు బారికేడ్లను తోసుకుంటూ లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొందరు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగింది.

**ప్రభుత్వంపై విమర్శలు, పరిహారం ప్రకటన** భద్రతా ఏర్పాట్లపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మృతుల కుటుంబాలకు పరిహారం, గాయపడిన వారికి ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించారు. "ఇలాంటి ఘటనలు ఎన్నో చోట్ల జరిగాయి. వాటితో పోల్చి దీన్ని సమర్థించుకోను. కుంభమేళాలో 50-60 మంది చనిపోయారు. కానీ నేను విమర్శించలేదు. కాంగ్రెస్ విమర్శిస్తే అది వేరే విషయం. నేను గానీ, కరా?టక ప్రభుత్వం గానీ విమర్శించామా?" అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి తీవ్రంగా స్పందించారు. "కుంభమేళాతో దీన్ని పోల్చడం సరికాదు. పోలీసులు అనుమతి నిరాకరించినప్పుడు, మీరు వారిని ఎందుకు బలవంతం చేశారు? మరణాల తర్వాత కూడా మీరు సంబరాలు కొనసాగించారా? ఉపముఖ్యమంత్రి వారిని ఆహ్వానించడానికి ఎందుకు వెళ్లారు? వారు సెల్ఫీలతో బిజీగా ఉన్నారు, సామాన్యులకు ఏమైందో ఎవరూ పట్టించుకోవడం లేదు" అని జోషి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కుంభమేళా విషాద ఘటనను సున్నితంగా పరిష్కరించారని, అక్కడ ఎవరూ సెల్ఫీలు తీసుకోలేదని అన్నారు. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



# సమస్యల బస్టాండ్.!

నంద్యాల జిల్లా కేంద్రమైన నంద్యాల ఆర్టీసీ బస్టాండ్లో సమస్యలు తిష్ట వేశాయి. ప్రయాణికులకు కనీస వసతులైన రక్షిత మంచి నీరు, మరుగుదొడ్లు, మూత్రశాలల కల్పనలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. రోజూ వేలాదిగా ప్రజలు ప్రయాణాలు సాగిస్తూ రద్దీగా ఉండే బస్టాండ్లో కనీసం కల్పించాల్సిన సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రోజూ ఏదో ఒక అవసరార్థం పట్టణానికి విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు సుమారుగా 50వేల మంది ఆర్టీసీ ద్వారా ప్రయాణం సాగిస్తున్నారు. అయితే వారికి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

**కనీస వసతుల కల్పనలో నిర్లక్ష్యం..!** నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్లో ప్రయాణికులకు కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారు. నంద్యాల పట్టణం నుండి బెంగళూరు, హైదరాబాద్, చెన్నై, విజయవాడ, తిరుపతి లాంటి ప్రముఖ ప్రాంతాలకు నిత్యం ప్రాయాణికుల ప్రయాణం చేస్తున్నా అధికారులు ప్రయాణికులకు కనీస వసతులు త్రాగు నీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. అంతే కాకుండా సుదూర ప్రయాణికుల అవసార్థం ప్రత్యేక వెయిటింగ్ గదులు, చార్జింగ్ పోర్టులు, ఎస్ఈడీ స్క్రీన్లు లేకపోవడం శోచనీయం.

**చిన్న చినుకుకే చిత్తడిమయం..!** చిన్న పాటి చినుకులు పడితే బస్టాండ్ మొత్తం మురికి కూపంలా మారిపోతుంది. బస్టాండ్ ఆవరణంలో సరైన డ్రైనేజీ వసతి లేకపోవడంతో వర్షం నీరు నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా పాదాచారులు నడవడానికి వీలు లేకుండా బస్టాండ్ మొత్తం బురదమయం అవుతుంది. ముఖ్యంగా పాత బస్టాండ్ ఆవరణంలో పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఆ బస్టాండ్ ప్రాంగణం మొత్తం వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగిస్తూ లక్షలాది రూపాయాలు బాడుగల ద్వారా ఆదాయం పొందుతున్నారే తప్ప అధికారులు అటువైపు చూడకపోవడం శోచనీయం.

**ప్రయాణికులకు తప్పని అగచాట్లు** నంద్యాల పట్టణం నుండి ప్రతి రోజూ వేలాదిగా ప్రజలు తమ వ్యాపార, చదువు ఇతర పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. అయితే వారికి సరైన సమాచారం ఇవ్వడానికి కనీసం సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడం గమనార్హం.

**లక్షలాది ఆదాయం వస్తున్నా అభివృద్ధి సున్నా..!** నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో నుండి సుమారుగా 6 నియోజకవర్గ కేంద్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు బసులు రాకపోకలు సాగిస్తున్నాయి. అంతే కాకుండా బస్టాండ్ ఆవరణంలోని దుకాణాల ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం ప్రతి నెలా ఆర్టీసీకి సమకూరుతుంది. కానీ అవన్నీ అధికారులు పట్టించుకోకుండా కేవలం లాభార్జనే ధ్యేయంగా ప్రవర్తిస్తూ బస్టాండ్ అభివృద్ధిని మరచారని విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.





# డీజిల్ మాఫియా!

ఇప్పటి వరకూ ఇసుక మాఫియా చూశాం.. మట్టి మాఫియా.. డీజిల్ మాఫియా ఎక్కడైనా చూశారా.. చూడలేదంటారా.. అయితే ఇప్పుడు చూసేయవచ్చు. ఒకసారి నిడదవోలు మండలం పురుషోత్తపల్లి వెళితే అక్కడ ఏకంగా ఒక బంక్‌నే ఏర్పాటు చేసేశారు.. యథేఛగా బయోడీజిల్ పేరుతో డీజిల్ విక్రయిస్తూ దందాకు తెరలేపారు.. అది కూడా హెచ్‌పీ స్టిక్కర్‌తో ఉన్న ట్యాంకర్‌ను ఒక బొలెరో వాహనాన్ని ఏర్పాటు చేసుకుని ఎక్కడికి కావాలంటే అక్కడికి డీజిల్ తరలిస్తూ దందా సాగిస్తున్నారు. సాధారణంగా ఏ బంక్‌లో చూసిన లీటర్ డీజిల్ రూ. 96ల వరకూ ఉంది. . ఈ బంక్ నుంచి డోర్ డెలివరీ చేసినా రూ.75లు మాత్రమే. అలా ఎలా అంటారా.. ఒకసారి దందా ఎలా సాగిస్తున్నారో మీరే తెలుసుకోండి మరి.. ఆ దారిలో వెళ్లే వాహనాలు చాలా తక్కువ.. అయి తే ఆ దారిలో మాత్రం ఒక బంక్ ఉంటుంది.. చూసిన వారెవరికైనా ఇక్కడ బంక్ ఎందుకు అనే అనుమానం రాక మానదు.. ఎందుకంటే డీజిల్ బంక్ అనే బోర్డు తప్ప ఇంకేం ఉండదు. దీనిపై అనుమానం వచ్చిన 'ఆంధ్రజ్యోతి' ఆరా తీస్తే అసలు దందా బయటపడింది. మట్టి, ఇసుకను మించి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ డీజిల్ మాఫియా చెలరేగిపోతుం దనే విషయం బయటపడింది. పేరుకు మాత్ర మే బయో డీజిల్ బంక్ ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి డీజిల్‌తో పాటుగా బయోడీజిల్ పేరుతో క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుని డీజిల్ మాఫియాకు తెరలేపుతున్నారు. ప్రముఖ కార్పొరేట్ కంపెనీ హెచ్.పీ పేరుతో ఏకంగా ట్యాంకర్ ఉన్న వాహనాన్ని తయారు చేయించి అడిగిన చోటుకు నేరుగా వచ్చి అన్‌లోడ్ చేసి వెళ్లిపోతున్నారు.పగలు రాత్రి తేడా లేకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి డీజి ల్ దందా నడుపుతున్నా ప్రభుత్వ అధికారుల మౌనంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**బయోడీజిల్ పేరు ఎక్కడ?** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండ లం గోపవరం నుంచి డి.ముప్పవరం వెళ్లే దారి లో పురుషోత్తపల్లి సమీపంలో బయో డీజిల్ బంక్ ఏర్పాటైంది.మాఫియా ఈ బంక్‌ను అడ్డాగా చేసుకుని డీజిల్ బంక్ అంటూ బోర్డు పెట్టేసింది. తెలంగాణ, మహారాష్ట్ర నుంచి పరి శ్రమల క్రూడాయిల్‌ను తెప్పిస్తూ దీంతో పాటు గా అప్పుడప్పుడు బయోడీజిల్ దిగుమతి చేసు కుంటున్నారు.ఆ తరువాత లారీ యజమా ను లను బయోడీజిల్ అంటూ బురిడీ కొట్టిస్తు న్నారు.కేంద్రపాలిత ప్రాంతం యానాం నుంచి దొడ్డి దారిన బిల్లులు లేకుండా తక్కువ ధరకు డీజిల్ తెప్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

# నెత్తురోడిన రోడ్లు!

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు సమీపంలో గురువారం తెల్లవారుజామున పెళ్లి బృందం ప్రయాణిస్తున్న కారును వ్యాను ఢీకొట్టింది. ఈ ఘటనలో పెళ్లికొడుకు సోదరి కుమారుడైన వాగేరి రుద్ర (4 నెలలు) మృతిచెందాడు. పెళ్లి కుమారుడు మహేశ్ మెట్కార్, అతడి తండ్రి, సోదరి, బావ, అన్న కూతళ్లు ఇద్దరికి గాయాలయ్యాయి. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లోని పెళ్లి మండపానికి చేరుకుంటుందనగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం కారణంగా గురువారం జరగాల్సిన పెళ్లినిలిచిపోయింది. మెదక్ జిల్లాలో ఓ ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న దంపతులు యాదగిరి (36), మంజుల (35) మృతిచెందారు. వీరి స్వస్థలం మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రెడ్డిపల్లి. మాసాయిపేట మండలం రామంతపూర్‌లోని బంధువుల ఇంట్లో వేడుకకు హాజరయ్యేందుకు బయలుదేరారు. తల్లిదండ్రుల మృతితో పిల్లలు జగదీశ్ (16), రామకృష? (14) గుండెలవిసేలా రోదించారు. ఖమ్మంలో ఓ బైక్‌ను లారీ ఢీకొనడంతో బైక్‌పై ఉన్న తండ్రీకొడుకులు అజ్మీరా బాల్య (45), సాయికృష? (17) మృతిచెందారు. ఖమ్మంలోని ఓ ప్రైవేటు కాలేజీలో సాయికృష? ఇంటర్ కాలేజీ ఫీజు కట్టేందుకు బాల్య, సాయికృష? కలిసి తమ సొంతూరు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బురుగుపాడు దుబ్బ తండా నుంచి బైక్ మీద బయలుదేరారు. ఖమ్మంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బైక్‌ను లారీ ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. కాగా, పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌కు చెందిన గుంటిపల్లి రాములు (28), భార్య అనూష (25) మూడేళ్ళ కూతురు సహస్రతో కలిసి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు గురువారం రాత్రి బైక్‌పై బయలుదేరారు. సుగ్లాంపల్లి స్టేజీ వద్ద గోదావరిఖని వైపు వెళ్తున్న లారీ డివైడర్‌ను దాటి బైక్ పైకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో అనూష, రాములు మృతిచెందారు.

# నిజామాబాద్‌లో కవిత.. కనిపించని సందడి

జరిగిన బ్రహ్మోత్సవాల్లో కవిత పాల్గొన్నారు. ఆమె భర్త అనిల్, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో హోమం నిర్వహించారు. మూడేళ్ల క్రితం ఈ దేవాలయాన్ని కవిత కుటుంబ సభ్యులే నిర్మించారు. అప్పటి నుంచి ప్రతీ ఏటా జరిగే బ్రహ్మోత్సవాలకు కవిత హాజరవుతున్నారు. బుధవారం రాత్రే నిజామాబాద్‌కు చేరుకున్న కవిత నగరంలోని తన సొంతింట్లో ఉన్నారు. ఇంతకుముందు కవిత హైదరాబాద్ నుంచి నిజామాబాద్‌కు చేరుకోగానే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో పాటు జగిత్యాల జిల్లాకు చెందిన పార్టీ నేతలంతా వచ్చేవారు. ఈ సారి ఆ సందడి లేకపోవడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు సూదాం లక్ష్మి, నందిపేట బీఆర్ఎస్ నేత సాగర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు సుమనారెడ్డి, ఐత సుజాతలు కవితను ఇంటి వద్ద కలిశారు. అలాగే సీహెచ్ కొండూర్‌లో నగర మాజీ మేయర్ నీతూకిరణ్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు ఎర్రం యమున కవితను కలిశారు. మరోవైపు.. కవిత వద్దకు ఎవరెవరు నాయకులు వెళ్తున్నారన్న విషయమై జిల్లాకు చెందిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# 34 ఏళ్ల హెరిటేజ్ ప్రస్థానం..

ఉత్పత్తులు అందించడంలోనూ కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. తాను కూడా ఒక పూర్వ విద్యార్థిలా గర్వంగా భావిస్తున్నానని, పాత మిత్రులు, సహోద్యోగులను కలుసుకోవడం సంతోషాన్నిచ్చిందని లోకేశ్ తెలిపారు. సంస్థను నడిపిస్తున్న బలమైన నాయకత్వం, విలువలను చూసి తాను ఎంతగానో ఉత్తేజితుడనయ్యానని మంత్రి వివరించారు. హెరిటేజ్ బృందం అంకితభావాన్ని అభినందించిన ఆయన, భవిష్యత్తులో కూడా సంస్థ మరింతగా వృద్ధి చెందుతుందని, దేశ ప్రగతికి గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు. సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని లోకేశ్ ఆకాంక్షించారు. ఈ జ్ఞాపకాన్ని మరింత ప్రత్యేకంగా మార్చుకునేందుకు, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాను ఒక మొక్కను నాటినట్లు మంత్రి నారా లోకేశ్ తెలియజేశారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రస్థానం రైతులకు అండగా నిలుస్తూ, వినియోగదారుల మన్ననలు పొందుతూ విజయవంతంగా కొనసాగుతోందని ఆయన ప్రశంసించారు. సంస్థ ఉద్యోగులు, యాజమాన్యానికి లోకేశ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు.

**నారా లోకేశ్ గారికి కృతజ్ఞతలు: నారా బ్రాహ్మణి** ఈ కార్యక్రమంలో నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రాహ్మణి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగించారు. "హెరిటేజ్ ఫుడ్స్ 34 వసంతాల సుదీర్ఘ ప్రస్థానాన్ని మేము వేడుకగా జరుపుకుంటున్న ఈ ప్రత్యేక సందర్భంలో, మా సంస్థ సాధించిన విజయాలు, మా ప్రయాణం నాకెంతో గర్వకారణంగా ఉంది. రైతులను ఆర్థికంగా శక్తివంతం చేస్తూ, దేశ ప్రజలకు నాణ్యమైన పౌషకాహారాన్ని అందించాలనే ఒక గొప్ప సంకల్పంతో మా మామగారు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ సంస్థకు బీజం వేశారు. అటువంటి గొప్ప వారసత్వంలో నేను కూడా ఒక భాగమైనందుకు ఎంతో సంతోషిస్తున్నాను. 1992లో ఆయన దార్శనికతతో, ఒక చిన్న ప్రయత్నంగా మొదలైన హెరిటేజ్ ఫుడ్స్, ఈ రోజు దేశవ్యాప్తంగా ఇంతటి మహోన్నత స్థాయికి చేరుకోవడం వెనుక ఆయన అకుంఠిత దీక్ష, మా అందరి సమష్టి కృషీ ఉన్నాయి. కేవలం వ్యాపార విస్తరణే కాకుండా, అన్నదాతల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువచ్చే ఒక వేదికగా, కోట్లాది ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒక విశ్వసనీయమైన సంస్థగా హెరిటేజ్ రూపుదిద్దుకుంది.

# ఉల్టా...పల్టా

వ్యవహరించనుండడంతో అందరిలోనూ ఒకింత ఆసక్తి నెలకొంది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే కౌన్సిల్ సమావేశం కోసం ఇప్పటికే 27 అంశాలతో అజెండాను తయారుచేసి సభ్యులకు అందజేశారు. టేబుల్ అజెండాగా మరికొన్ని అంశాలను కౌన్సిల్‌లో చర్చకు పెట్టే అవకాశం ఉంది. వైసీపీ హయాంలో జీవీఎంసీలో జరిగిన అవినీతి, అక్రమాలను కూటమి సభ్యులు సభలో బయటపెట్టే అవకాశం ఉంది. మరోవైపు వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన ఆ పార్టీ కార్పొరేటర్లంతా గురువారం షాడో మీటింగ్ ఏర్పాటుచేసుకుని కౌన్సిల్‌లో ఎలా వ్యవహరించాలనే దానిపై చర్చించారు. ఎన్నికల సమయంలో ఆస్తి పన్ను తగ్గింపుపై కూటమి నేతలు హామీ ఇచ్చారని, దానిని నెరవేర్చాలని డిమాండ్ చేయాలని నిర?యించారు. అలాగే పాతజైలురోడ్డులోని నైట్ ఫుడ్‌కోర్ట్‌కు జీవీఎంసీ అనుమతి లేకపోయినా వైసీపీ నేతలే వెనకుండి కొనసాగించారని కూటమి నేతలు గతంలో ఆరోపించారని, ఇప్పుడు వారే అధికారపక్షంగా ఉన్నందున తక్షణం దానిని తొలగించాలని డిమాండ్ చేయాలని నిర?యించినట్టు తెలిసింది. అదేవిధంగా దాదాపు ఐదు నెలలుగా జీవీఎంసీకి కమిషనర్‌ను నియమించకపోవడాన్ని నిరసిస్తూ ప్లకార్డులతో నిరసన తెలపాలని నిర?యించినట్టు సమాచారం.

## శాంతి భద్రతల పరిరక్షణయే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం...

### జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపిఎస్...



**అదిలాబాద్ జిల్లా న్యూస్ టుడే ( పల్లె వెలుగు జిల్లా ప్రతినిధి ) జూన్ 5 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఐపీఎస్ తెలియజేసారు. హైదరాబాద్, సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి గా పనిచేసిన పాటిల్ కాంతిలాల్ ఐపీఎస్ ఈరోజు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 2020 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కాంతిలాల్ గారు 2018 లో యూ.పి.ఎస్.సి సర్వీస్ ద్వార ఎంపికై భద్రాద్రి కొత్తగూడెం ఎఎస్పీ గా 2022 లో పనిచేసి, 2023 జనవరి నుండి 2024 జులై వరకు నిర్మల్ జిల్లా భైంసా ఎఎస్పీ గా, 2024 జులై నుండి హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి గా విధులు నిర్వర్తించి, ఈ రోజు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని, పౌరుల రక్షణ పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. సామాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందనీ, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలు చేసే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని వ్యక్తిగత, మతపర దూషణలకు పాల్పడితే చర్యలు తప్పవని, ఎవరైనా సామన్య ప్రజలను, ఎవరైన వ్యక్తిగతంగా చేసుకోని సామాజిక మాధ్యమాల ద్వారా చెడు ప్రచారం చేసిన, వ్యాక్యలు చేసిన వారిపై చర్యలు తప్పవని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారిని పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు

# పండగను ప్రశాంతంగా జరుపుకోండి.





**ముస్లింలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు..**
**ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**

**మహానంది, పల్లె వెలుగు** బక్రీద్ పండగను సోదర భావంతో కులమతాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని, ముస్లిం ప్రజలందరికీ బక్రీద్ పండగ శుభాకాంక్షలు అని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మహానంది పోలీస్స్టేషన్లో మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా మండలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. సోదర భావంతో కులమతాల అతీతంగా పండుగను జరుపుకోవాలన్నారు. బక్రీద్ పండుగను ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గొడవలకు , అల్లర్లకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగను పండుగ వాతావరణం లోనే నిర్వహించుకోవాలని, విద్వేషాలకు ఇతర అసాంఘిక కార్యకలాపాల వైపు వెళ్లకుండా సామరస్యంగా, పార్టీలకు అతీతంగా, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లోని ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించిన అడిషనల్ ఎస్పీఅడ్మిన్





**పల్లె వెలుగు నంద్యాల.**

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ ఆదేశాలతో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , సూచనలతో ఈరోజు ఉదయం నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఈరోజు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో అడిషనల్ ఎస్పీ తో పాటు రిజర్వు ఎం టి ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మరియు ఇతర అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వలన వాతావరణంలో ఉష్ో?గ్రతలను పెంచే కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిపోతుందని, తద్వారా భూమి చల్లబడుతుందనే అభిప్రాయం ఉంది. జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్, ఆహారాన్ని మొక్కలు అందిస్తున్నాయి. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని,

రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలని లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులందరూ భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసులలో జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు మొక్కలు నాటడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ

# అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందరరేగా డిటిపిటి అనురాగ్ మీనా నంద్యాల వారి ఆదేశాల మేరకు బండి ఆత్మకూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓంకారం నార్త్ బీట్లోని పిటి ఏరియా లోను గాలి చెన్నయ్యపాలెం లింగాపురం నారాయణపురం గ్రామాలలో విరివిగా మొక్కలను నాటి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు. గ్రామాలలో ప్రజలకు ఫలసాయానికి సంబంధించిన మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. పార్నపల్లి గ్రామంలోని ప్రభాత్ పార్వతి కళాశాల నందు మొక్కలు నాటి విద్యార్థులు కళాశాల యాజమాన్యం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి వారికి మొక్కల యొక్క ఉపయోగాలు ఆవశ్యకత గురించి మొక్కలు నాటడం వల్ల ప్రజలకు కలిగే లాభాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి తెలుపుతూ ప్లాస్టిక్ నిషేధిత వాతావరణాన్ని మనం సృష్టించాలని పూర్తిగా ప్లాస్టిక్ ని ఉపయోగించడం మానివేయాలని పర్యావరణానికి అనుకూలమైనటువంటి బయోడిబుల్ వస్తువులను ఉపయోగించాలని తెలిపారు. ఆస్తులు ఉన్న వారి కంటే ఆరోగ్యంగా ఉన్న వారి అధిక సంపన్నులని సంపూర? ఆరోగ్యం మన సొంతం కావాలంటే పర్యావరణాన్ని రక్షించడం ఒకటే మార్గమని అన్నారు. పరిసరాలను పచ్చని మొక్కలతో నింపేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫార్మసీ కళాశాల యాజమాన్యం సిబ్బంది బండి ఆత్మకూరు రేంజ్ సిబ్బంది ఎఫ్ఎస్ఓ లు నాగరాజు,రామేశ్వరి ఓంకారం సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ఎం చంద్రశేఖర్ బీట్ ఆఫీసర్ హైమావతి, ప్రసన్న, ఫక్రుద్దీన్ ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



## ప్రకృతి పరిరక్షణ మన అందరి బాధ్యత



**దొర్నిపాడు జూన్ 5 పల్లె వెలుగు న్యూస్** ప్రకృతిని పరిరక్షించడం మన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి నంద్యాల జిల్లా వైద్యాధికారి రాగిరి వెంకటరమణలు అన్నారు, ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందరరేగా గురువారం దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ కొత్త పల్లె గ్రామంలో గలప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నేగల ఉసేని ఆధ్వర్యంలో మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నాగిరెడ్డి అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ యందుమొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ స్వఛ్ేహరితాంధ్ర కోసంఅందరం కలిసి అడుగులు వేద్దాం,ప్రతి ఒక్కరంమొక్కలు నాటుదాం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు, ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించాలన్నారు, ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి బాయికాటి భరత్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ గుండం కన్నయ్య ,సూపర్వైజర్ భాగ్యమ్మ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 05** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం– పర్యావరణాన్ని కాపాడుకుదాం అని గ్రామ సర్పంచ్ ఆరబోట్ల నాగమ్మ, టిడిపి మండల మండల ఉపాధ్యక్షుడు పూజారి రామలింగ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా సెక్రెటరీ సి.రామలింగ అన్నారు. గజ్జహల్లి గ్రామంలో సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్లు లో కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. స్వఛ్ేమైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ శేషప్ప, జన్మభూమి కమిటీ మెంబర్ నాగిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రంజాన్, టిడిపి యువ నాయకుడు పంపాపతి, అల్లా బాకాష్ తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలు పంచిన ఫ్యాక్షన్ జోన్ సీఐ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 5 :** ఫ్యాక్షన్ జోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారాయణపురం చెంచుగూడెం ను సందర్శించారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందరరేగా సిఐ ప్రభాకర్ రెడ్డి అక్కడికి గిరిజనులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఫలసాయాన్ని ఇచ్చే పండ్ల మొక్కలను గిరిజనులకు పంపిణీ చేశారు. కూరగాయలకు సంబంధించిన విత్తనాలను కూడా పంపిణీ చేసి వాటిని నాటి సంరక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ నాగరాజు అటవీ సిబ్బంది నారాయణపురం బ్రాహ్మణ చెరువు చైర్మన్ బాల శంకర్ తోపాటు పోలీసు సిబ్బంది సీఐ ప్రభాకర్ రెడ్డి వెంట ఉన్నారు

## క్షయ (టీబీ) వ్యాధిని నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్



**గూడూరు పల్లెవెలుగు జూన్ 5** గూడూరు మండలంలోని క్షయ (టిబి) వ్యాధి నీ నియంత్రించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు గూడూరు డివిజన్ టిబి సూపర్వైజర్,నాగమహేంద్ర తెలిపారు,గూడూరు మండలోని గురువారం హరిజనవాడ 1 వ సచివాలయం వద్ద 60సం పైన వారికి, బీపీ,సుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలు ఉన్న వారికి గళ్ళ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆరు(6) నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి పోషకాహారం కోసం ప్రభుత్వం నెలకు 1000 చొప్పున చెల్లిస్తుందన్నారు ,ఇది అంటువ్యాది అయిన తగుజగ్రతలు తీసుకుంటే 6నెల్లలోపు వ్యాధి నీ పూర్తిగా నయం చేయవచ్చన్నారు కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష,టీబీ సూపర్వైజర్ నాగ మహేంద్ర, లేప్రోజీ సూపర్వైజర్ నారాయణ, ఏఎన్ఎం అండ్ ఆశ లు పాల్గొన్నారు

## చికిత్స నిమిత్తమై వెళుతూ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 5 :** చికిత్స నిమిత్తమై వెళుతూ మార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచిన విషాదకరమైన ఓ వ్యక్తి సంఘటన గురువారం బండి ఆత్మకూరు లో జరిగింది. అందిన సమాచారం మేరకు సంఘటనకు సంబంధించి పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. వెలుగోడు లో గాంధీనగర్ కు చెందిన హుస్సేన్ భాష (33) అనే వ్యక్తి పాత సామాన్ల వ్యాపారం చేస్తూ ఉంటాడు. గత కొద్దికాలం నుండి హుస్సేన్ భాష అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నాడు. ఎన్నెముకకు సంబంధించి కొన్ని డిస్కులు అరిగిపోయాయని తెలుస్తోంది. దీని కారణంగా మోకాళ్లలో తిమ్మిర్లు రావడంతో పాటు రక్త ప్రసరణ కూడా సరిగా జరిగేది కాదని తెలుస్తుంది. గురువారం ఉదయం బాత్రూం కి వెళ్ళిన హుస్సేన్ భాష అక్కడే జారీపడ్డాడని తెలుస్తోంది. విషయాన్ని గుర్తించిన బంధువులు సమీప ఆర్ఎంపి వైద్యుడు వద్దకు తీసుకువెళ్లారు. సదరు వైద్యుడి సూచన మేరకు హుస్సేన్ భాష ను నంద్యాల కు తీసుకువస్తున్నారు. మార్గమధ్యంలో బండి ఆత్మకూరు చర్చి సమీపానికి వచ్చేసరికి హుస్సేన్ బాషా శరీరంలో ఎలాంటి కదలిక లేకపోవడంతో వెంటనే బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చారు. హుస్సేన్ భాష అప్పటికే చనిపోయినట్లుగా వైద్యాధికారి సవిత గుర్తించి నిర్ధారించారు. వెంట వచ్చిన బంధువులు వెంటనే శవాన్ని వెలుగోడుకు తీసుకొని వెళ్లారు. చికిత్స నిమిత్తమై వెళ్తూ మార్గమధ్యంలోనే హుస్సేన్ భాష మరణించడం పట్ల గ్రామస్తుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కార్మిక హక్కులు హరిస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తాం సీఐటీయూ.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** లేబర్ కోడ్స్కు వ్యతిరేకంగా జూల్కై 9న కార్మికవర్గం దేశవ్యాపితంగా సమ్మెకు సన్నద్ధమవుతున్న దశలో మన రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర?యాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ గా తీవ్రంగా ఖండిస్తున్నమని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం, ఏ నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడుతూ కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యం ప్రజా వ్యతిరేకం. కార్మికుల రక్తమాంసాలు పిండి కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర?యం తీసుకున్నది. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణం అన్నారు. పైగా కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధపడలేదని , ఒకవైపు ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని తెలిపారు . కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నదని అన్నారు. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివృద్ధి నిరోధకమైందని, తక్షణం లేబర్ కోడ్సను దాని అనుబంధ రూల్సను ఉపసంహరించుకోవాలని వారు అన్నారు. దీనికి వ్యతిరేకంగా జూల్కై 9న జరగనున్న జాతీయ సమ్మె దేశవ్యాప్తంగా 10 దేశవ్యాప్త కార్మిక సంఘాలు సమ్మెకు పిలిపిచ్చాయని కేంద్రంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసల్లాగా చేసే ప్రయత్నం నీకు మన రాష్ట్రంలో లో ఉన్న టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైనటువంటి ద్రోహం చేస్తూ క్యాబినెట్లో కార్మిక హక్కుల పని గంటల పై నిర?యం చేయడం సరైనది కాదని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని వారు అన్నారు. ఈ విధానాన్ని యావత్ కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలనారు.

# భూసార పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలి.





**రుద్రవరం.జూన్05 పల్లె వెలుగు :** భూసార పరీక్షలకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీనివాస్, (కె వి కె) శాస్త్రవేత్త కే లక్ష్మీ ప్రియ తెలిపారు. బుధవారం మండలంలోని చిత్రేనిపల్లె, ముకుందాపురం, తిమ్మనపల్లె గ్రామాలలో కృషి విజ్ఞాన కేంద్రం (కె వి కె) యాగంటి పల్లి వారి ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఐ సి ఏ ఆర్-ఐఎంఆర్ ( భారతీయ చిరుధాన్యాల పరిశోధన కేంద్రం ) నుండి శాస్త్రవేత్త డాక్టర్ డి శ్రీనివాస్ మరియు( కెవికె)యాగంటి పల్లె నుండి శాస్త్రవేత్త కె.లక్ష్మీ ప్రియ వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్ ఏటీఎం ఏ, ఏటీఎం హరిబాబు గ్రామ వ్యవసాయ సహాయకులు, ఫణి రాజశేఖర్, విజయరాణి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శంకర్ మూడు గ్రామల రైతులతో పంటల యాజమాన్యం గురించి ముఖాముఖి చర్చించడం జరిగింది. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతులు చేపట్టవలసిన విషయాలు అయినటువంటి విత్తన శుద్ధి, పచ్చి రొట్టె ఎరువులు వాడకం, భూసార పరీక్షల ఫలితాల అనుగుణంగా ఎరువుల యాజమాన్యం, మరియు పురుగు మందుల వాడకం గురించి, చిరుధాన్య పంటల ఉత్పత్తి గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.. అదేవిధంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే పథకాల గురించి కెవికె లో లభించే వివిధ రకాల విత్తనాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే వాతావరణ సమతుల్యత.



**రుద్రవరం.జూన్ 05 పల్లె వెలుగు :** మొక్కలు పెంచడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని రేంజి ఆఫీసర్ శ్రీపతి నాయుడు తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందరరేగా నంద్యాల డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా ఆదేశాల మేరకు సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు రెడ్డి సూచనల మేరకు రుద్రవరం రేంజ్ సిబ్బంది అహోబిలం గ్రామ ప్రజలు కలిసి రిజర్వు అటవీ ప్రాంతం లోని అహోబిలం సెక్షన్, అహోబిలం సౌత్ బీటు చెలమ ప్రదేశము నకు సమీపంలో కంపార్ట్మెంట్ నెంబర్ 421 వద్ద మొక్కలను నాటడం జరిగినదన్నారు. ఈ సందరరేగా రేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడు మాట్లాడుతూ మొక్కలు వాటి ఆవశ్యకతను , వన్యప్రాణుల ఆవశ్యకత , జీవవైవిధ్యము , ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందరరేగా తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అహోబిలం డిఆర్ఓ ముర్తుజావలి , నూతల సెక్షన్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాస రెడ్డి ఎఫ్ ఎస్ ఓ ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ ఎస్ మక్తర్ భాష, ఢీ వనిపెంట సెక్షన్ ఆఫీసర్ టి. రామకృష? , సెక్షన్ ఆఫీసర్ డాగ్ స్క్వాడ్ మాబుఖాన్ , అహోబిలం సౌత్ బిట్ ఆఫీసర్ నాగ హుస్సేనయ్య , రేంజ్ బీట్ స్టాప్ మరియు చీతల్ బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్స్ పాల్గొన్నారు.

## మొక్కలు నాటి

### భూమిని కాపాడండి:....ఎంపీడీవో భాగ్య లక్ష్మి



**రుద్రవరం.జూన్05 పల్లె వెలుగు :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఆవరణంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఛైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో భాగ్య లక్ష్మి, ఏ ఓ సుబ్రమణ్య%శీ%, పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్, ఉపాధి ఈ సి సుబ్బన్న, ఎంపీపీ బాలస్వామి,టిడిపి నాయకుడు ఎల్.విరంగయ్య, ముఖ్య అతిథిలుగా హాజరై మొక్క లు నాటారు. ఉపాధ్యాయులు పిల్లలు కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో ముఖ్యమని, విద్యార్థులు 'హరితదూతలుగా' మారాలని పిలుపునిచ్చారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలల్లో పర్యావరణ విద్యను కలిపి, పర్యావరణ క్లబ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తు అనేక మొక్కలను నాటుతు ఉన్నాం అని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఎల్వి రంగయ్య మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణలో విద్యార్థుల పాత్రను వివరించారు. చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు స్థానిక పర్యావరణ సమస్యలపై స్పందించేలా ఉత్సాహం కలిగించారు. పాఠశాల ప్రాంగణంలో అందరూ కలిసి మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం ,సిబ్బంది ముఖ్య అతిథులను ఆహ్వానిస్తూ, పాఠశాల తరఫున పర్యావరణ అనురక్తిని నిబద్ధతగా కొనసాగిస్తామని తెలిపారు. హాస్టల్ తనిఖీ చేశారు. హాస్టల్ నందు మొక్కలు నాటారు.కిచెన్,రూమ్స్ అన్ని పరిశీలించి చాలా బావుంది అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు, రుద్రవరం కార్యకర్తలు, పుర ప్రముఖులు, పాల్గొన్నారు.



## ఎన్నేళ్లు గడిస్తే ప్రహరీ గోడలు పూర్తవుతాయి..?

### అసంపూర్తిగా మోడల్ స్కూల్,
### జిల్లా పరిషత్ పాఠశాలల ప్రహరీల పనులు..



**మహానంది,పల్లె వెలుగు** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణాలు ఇంకా ఎన్నేళ్లు గడిస్తే పూర్తవుతాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆవేదనగా చర్చించుకోవడం జరుగుతుంది. గత టిడిపి ప్రభుత్వంలో ప్రారంభించిన పనులు, వైసిపి ప్రభుత్వం లో ముందుకు సాగలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడుస్తున్నప్పటికీ అన్ని విభాగాల అధికారులు ఇంకా దృష్టి సారించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇదే పాఠశాలల్లో మొక్కల పెంపకాల కార్యక్రమాలకు ప్రధాన వేదికగా మారినప్పటికీ, అక్కడ నాటిన మొక్కలు చిగురించే లోపే, పశువులకు ఆహారంగా మారిపోతున్నాయి. పర్యావరణం, పచ్చదనం కరువ్వాయాన్ని ప్రకృతి ప్రేమికులు ఆవేదనలు వెలుబుచున్నారు. ఈ ప్రహరీ గోడల నిర్మాణాలు పూర్తి చేస్తే, ఇలాంటి వనమహోత్సవాలు ప్రజలందరికీ అమితమైన ఆనందాన్ని పంచేవని ప్రకృతి ప్రేమికులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి, ప్రహరీ గోడల నిర్మాణాలు పూర్తి చేయించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.



## అగ్ని ప్రమాదంలో రేకుల షెడ్డు, పశుగ్రాసం, ఎరువుల బస్తాలు, బట్ట పైపులు దగ్ధం.



**రుద్రవరం. జూన్ 05 పల్లె వెలుగు :** మండలంలోని టి లింగం దిన్నె గ్రామంలో గురువారం సంభవించిన అగ్ని ప్రమాదంలో రేకుల షెడ్డు, పశుగ్రాసం, ఎరువుల బస్తాలు , బట్ట పైపులు దగ్ధమయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు వెంకటసుబ్బయ్య అనే రైతుకు చెందిన రేకుల షెడ్డులో 250 గడ్డి చుట్టలు, 15 బస్తాల రసాయనిక ఎరువుల బస్తాలు, బట్ట పైపులు నిల్వ ఉంచారన్నారు. మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డి చుట్టలకు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించి అందులో ఉన్న గడ్డి చుట్టలు ,ఎరువుల బస్తాలు, బట్ట పైపులు, రేకులు పూర్తిగా దగ్ధమయ్యాయి అన్నారు. దీంతో రైతుకు దాదాపు రూ 2 లక్షల పైగా నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. సకాలంలో గ్రామస్తులు స్పందించి మంటలు పూర్తిగా ఆర్పి వేశారు. నష్టపోయిన రైతుకు ఆర్థిక సహాయము అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## భార్య ఇంటికి ఆభరణం!!

### -నేడు ప్రపంచ వివాహ దినోత్సవం



**మంత్రాలయం జూన్05 (పల్లె వెలుగు ప్రతినిధి)** భరించేది భార్య, బ్రతుకు నిచ్చేది భార్య,చెలిమి నిచ్చేది భార్య చేరదీసేది భార్య ఆకాశాన సూర్యుడు లేకపోయినా. ఇంట్లో భార్య లేకపోయినా. అక్కడ జగతికి వెలుగుండదు, ఇక్కడ ఇంటికి వెలుగుండదు. భర్త వంశానికి సృష్టికర్త మొగుడి అంశానికి మూలకర్త, కొంగు తీసి ముందుకేగినా.చెంగు తీసి మూతి తుడిచినా ముడిచినా తనకు లేరు ఎవరు సాటి ఇలలో తను లేని ఇల్లు. కలలో ఊహకందని భావన. బిడ్డల నాదరించి. పెద్దల సేవలో తరించి భర్తని మురిపించి. మైమరపించి. బ్రతుకు మీద ఆశలు పెంచి. చెడు ఆలోచనలు త్రుంచి.భ్రమరంలా ఎగురుతూభర్త ను భ్రమల నుండి క్రిందకు దించుతూ కళ్ళ కాయలు కాచేలా. భర్త జీవితాన పువ్వులు పూచేలా చేసిన జీతం లేని పని మనిషి. జీవితాన్ని అందించే మన మనిషి. ఏమిచ్చి తీర్చుకోగలం భార్య రుణం. ఆమెకు భారం కాకుండా ఉండడం తప్ప. ఒకరికి ఒకరు తోడు నీడ చిరకాలం. బిడ్డల బాధ్యతలు తీరాక వృద్ధాప్యంలో నూతన వసంతం తోడు నీడ బంధం.అదే భార్యకు మనమిచ్చే విలువైన ఆభరణం.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 05** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని సచివాలయం, పాఠశాల ఆవరణలో టిడిపి సీనియర్ నాయకుడు ముల్లా నెబీరసూల్ మొక్కలు నాటారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరి సర ప్రాంతాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే ఎంతో మనుగడ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అనిల్ స్వామి, జనసేన నాయకుడు బ్రహ్మయ్య, ఎర్రి స్వామి, టిడిపి నాయకులు గని, చాంద్ భాష, ఫీల్డ్ అసిస్టెంట్ రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



## వేదవతి బ్రిడ్జి సమస్యను పరిష్కరించండి..

### ఎస్ డి పి ఐ డిమాండ్





**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 05** మండల పరిధిలోని ఆంధ్ర- కరా?టక సరిహద్దులో ఉన్న వేదావతి బ్రిడ్జిపై గుంతలు పడి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎస్ డి పి ఐ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సలాం, హఫీజ్ కోరారు. వేదవతి బ్రిడ్జిలు ఎస్ డి పి ఐ సభ్యులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర - కరా?టక సరిహద్దులు ఉన్న ఈ బ్రిడ్జి గుంతల పడి ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది. ఈ బ్రిడ్జి దాదాపు రెండు శతాబ్దాల క్రితం నిర్మించింది అని అప్పటినుంచి ఇంతవరకు ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడం వల్ల ఈ బ్రిడ్జిపై గుంతలు పడ్డాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలం నలుమూలల నుంచి నిత్యం రద్దీగా తిరిగే ఈ వంతెన పై మరమ్మతులు చేసి సమస్యను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పి ఐ నాయకులు అబ్దుల్ రెహ్మాన్, ఎం హఫీజ్, హారున్, మైపూస్ భాష తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం.



**మహానంది, పల్లె వెలుగు** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మహానంది తహశీల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మహానంది దేవస్థానంలోని గోశాల సమీపంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, దేవస్థానం ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి, ఫారెస్ట్ రేంజర్ దినేష్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ హైమావతి మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలోని మసీదుపురం, గాజులపల్లె గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, గంగవరపు ఉమా మహేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు మొక్కలు నాటారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను సంరక్షించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.మొక్కలు నాటడం మూలంగా వర్షం కురవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పతుందన్నారు. మొక్కలు ప్రాణకోటికి జీవనాధారమని, మొక్కల పెంపకం వల్ల పర్యావరణం సమతుల్యత పెరిగి మానవ మనుగడకు ప్రాణాధారం అవుతాయన్నారు. మొక్కలను మనము మన అందరం నాటి వాటిని సంరక్షిస్తే అవి వృక్షాలు కావడమే కాక మనలను కాపాడడమే కాక, కాలక్రమేనా మన తర్వాత తరాలకు కూడా రక్షణను ఇస్తాయని అధికారులు తెలిపారు. పర్యావరణ సమతుల్యం దెబ్బ తినకుండా కాపాడడంతోపాటు, సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు అభివృద్ధి చెందడం వల్ల పల్లెలు, పట్టణాలు, రాష్ట్రాలు, దేశాలు అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఇళ్ల ముందు , పంట పొలాల గట్ల వద్ద ,రోడ్ల వెంట కానీ మొక్కలు పెంచాల్నారు.ప్రతి ఒక్కరూ ఒక్కొక్కరి పేరుతో మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ నరసింహ, సచివాలయల సిబ్బంది శివకుమార్, మల్లికార్జున, మనోజ్, వెంకటేశ్వర్లు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రామకృష్ణ పీజీ కళాశాల నందు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.



నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ .

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల రామక ృష? పీజీ కళాశాలలో జరుగుతున్న ఎన్ సి సి క్యాంప్ నందు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎస్. వంశీధర్ ఆధ్వర్యంలో నంద్యాల, ఎమ్మిగనూరు, కర్నూలు, ఆదోని మొదలగు ప్రాంతాల నుండి ఎన్ సి సి క్యాంప్ కొరకు సుమారు 400 మంది విద్యార్థులు వచ్చిన సందరరేగా వారికి సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీ రంగంలో అభివ ృద్ధి చెందుతుందని అన్నారు. దీనిని ఆసరా చేసుకుని సైబర్ క్రైమ్ నేరగాళ్లు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, కాబట్టి విద్యార్థులైన మీరు వీటిపై పరిజ్ఞానం పెంచుకొని మీరు అప్రమత్తంగా ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.



1.మీ యొక్క వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోరాదు. ఉదాహరణకు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు వివరాలు, ఓటీపీలు,సి వి వి నంబర్ వివరాలు మొదలగునవి ఎవరితోనూ పంచుకోరాదు అన్నారు. 2.మీకు తెలియని నంబర్ల నుండి వచ్చే లింకులను మరియు ఏ పి కే ఫైల్ లను ఎట్టి పరిస్థితులలో ఓపెన్ చేయరాదు.

3.మీ పైన కేసులు ఉన్నాయని ఎవరైనా డబ్బులు అడిగితే అలాంటి వారిని నమ్మవద్దు. వారికి ఎలాంటి డబ్బులు పంపించవద్దు. తక్షణమే మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల సహాయం పొందండి. 4.తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ మరియు వీడియో కాల్స్ కు స్పందించకండి.

5.సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆఫర్లు ,భారీ డిస్కౌంట్ లకు సంబంధించిన ఈమెయిల్ అప్రమత్తంగా ఉండండి.

6.ఆన్లైన్ ద్వారా పరిచయం అయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దు. వారితో మీ వ్యక్తిగత ఫోటోలు వీడియోలు పంచుకోరాదు. 7.మీ యొక్క బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అయిందని లేదా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని చెబితే నమ్మకండి. 8.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ధ్రువీకరణ పొందని మోసపూరిత లోన్ యాప్ ల ద్వారా ఎట్టి పరిస్థితుల్లో లోన్ తీసుకురాదు. 9.నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఆన్లైన్ లో ఉద్యోగ అవకాశాలు అంటూ వచ్చే మోసపూరిత ప్రకటనపై అప్రమత్తంగా ఉండండి. 10.సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పైన అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందాలని అన్నారు.

## న్యూ గోల్డెన్ ఎగ్ అండ్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక విశ్వనగర్ రోడ్డులో నూతనంగా ఓర్వకల్లు మండలం వైస్ ఎంపీపీ ఎస్ చాంద్ భాష , నంద్యాల 17 వ వార్డు టిడిపి నాయకులు చాంద్ రెబల్ లు ఏర్పాటుచేసిన న్యూ గోల్డెన్ ఎగ్ అండ్ చికెన్ సెంటర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ , 38 వార్డు టిడిపి ఇన్చార్జ్ బుగ్గ రాముడు , బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవింద నాయుడు , 17వ వార్డు టిడిపి ఇన్చార్జ్ రామ్ మద్దయ్య , అడ్వకేట్ ఖాజా హుస్సేన్ , గఫూర్ , అంజి తదితరులు పాల్గొన్నారు



# నంద్యాల న్యాయవాదుప ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా కోర్ట్ ప్రాంగణంలో ఈరోజు అనగా 05-06-2025 వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సాయంత్రం 4-00 గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే హుస్సేన్ భాష తెలిపారు. ఈ కార్యక్రమానికి మూడవ అదనపు జిల్లా జడ్జి మరియు జ్యూడిషల్ ఆఫీసర్స్ అందరూ ముఖ్య అదితులు గా హాజరయ్యారు. ఈ సందరరేగా నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ మన నంద్యాల గౌరవ న్యాయవాదులు అందరూ హాజరు అయ్యి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని నాటిన వారు ప్రతిరోజు నీళ్లు పోసి పెంచే బాధ్యత తీసుకోవలసిందిగా తెలిపారు. జెవి మనోహర్ రెడ్డి అడ్వకేట్ మొక్కలు డొనేట్ చేశారు.నంద్యాల బార్ అసోసియేషన్ తరుపున జెవి మనోహర్ రెడ్డి కి ధన్యవాదములు తెలియచేసారు .ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్ బాష, వైస్ ప్రెసిడెంట్ బి ఎన్ వి సుబ్బారాయుడు, జనరల్ సెక్రెటరీ ఎమ్మార్ క ృషా?రెడ్డి,ట్రెజరర్ ఎస్ మద్దిలేటి, జాయింట్ సెక్రెటరీ వి బాలునాయక్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ డి చిన్న లింగమయ్య, లైబరియన్ సెక్రటరీ జి మద్దిలేటి యాదవ్, మహిళ రెప్రజెంటేటీవ్ సౌజన్య, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గోవుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా నిఘా.

### బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పీస్ కమిటీలతో సమావేశాల ఏర్పాటు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా నాలుగు సబ్ డివిజన్లలోని పోలీసు అధికారులకు గోవుల అక్రమ రవాణా జరగకుండా వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలలో సంబంధిత ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది సహాయంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసుకుని నిరంతరం క్షుణ?ంగా వాహనాలు తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈద్గాల వద్ద పోలీస్ అధికారులు గోవధ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పీస్ కమిటీలు ఏర్పాటు చేసి బక్రీద్ పండుగ త్యాగానికి గుర్తుగా ప్రశాంత వాతావరణంలో పండుగను ఆచరించాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనరాదని, ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని కమిటీ సభ్యులకు పోలీసు అధికారులు వివరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



# పుణ్యక్షేత్రాలకు మరియు విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

### ఆర్టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి డిఏం ఇందు




**భూపాలపల్లి జూన్ 05 పల్లె వెలుగు ప్రతినిధి** పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టిసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు కోరారు. గురువారము భూపాలపల్లి ఆర్టీసి డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు. వివరాలు వెల్లడించారు.ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండ పోచమ్మ వేములవాడ, కొండా గట్టు, ధర్మపురి సందర్శించి రాత్రి -భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- పోను చార్జీలు రూ "680 ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రచలం, పర?శాల , మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి - భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- పోను చార్జీలు రూ "700 ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుదని . ఒక్కొక్కరికి రానూ- పోను చార్జీలు రూ"770 రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ఆలంపూర్ జోగులాంబ దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ బస్సు చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ -పోనూ చార్జీలు రూ" 1700 రెండు రోజులలో భూపాలపల్లి నుండి విజయవాడ కనక - దుర్గా అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లి కి సూపర్ లగ్జరీ బస్సు చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ...పోనూ చార్జీలు రూ"2150 ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర?యించామని, ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.పూర్తి సమాచారం కోసం 9959226707, 9701967519, 9849425319, 9908336391 ఈ నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి జూన్ 05 పల్లె వెలుగు ప్రతినిధి** రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో భూమికి పట్టాలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు.ఈనెల 20వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఇచ్చిన ప్రతీ దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సుల్లో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

### జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్







**భూపాలపల్లి జూన్ 05 పల్లె వెలుగు ప్రతినిధి :** పర్యావరణంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ కాలుష్య కారకాలైన పరిశ్రమల వ్యర్థాలు, ట్రాన్స్పోర్టేషన్ మరియు అడవుల నరికివేతపై దృష్టి సారించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ సరిగా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు,స్పెషల్ పి.పి విషు?వర్ధన్ రావు,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమతి కంప అక్షయ,జి. ప్రియాంక న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్,సంగేమ్. రవీందర్,రజినీకాంత్, భూపాలపల్లి ఎస్. ఐ. రమేష్,కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 05:** అమరాపురం గ్రామానికి చెందిన మూగజ్జ కుమారుడు శాంత కుమార్ వివాహం అనంతపురం పట్టణానికి చెందిన నాగవేణి అనే వధువుతో హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ హెంజారు సిద్దేశ్వర స్వామి దేవస్థాన సన్నిధిలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శ్రీ హేంజరు సిద్దేశ్వర స్వామిని దర్శించుకొన్నారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు ఈరలక్కప్ప కు పూలమాల శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదం అందజేశారు. శాంత కుమార్ కుటుంబ సభ్యులు ఈరలకప్ప కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి పూలమాల శాలవాలతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అమరాపురం మండలం ఎంపీపీ ఈరన్న, మండలం కో అప్షన్ మెంబర్ రసూల్ బాషా, మండలం ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహరాజు, ఐటీ వింగ్ తాలూకా అధ్యక్షులు చిత్తన్న, అమరాపురం మాజీ సర్పంచ్ జోగేంద్ర, స్థానిక నాయకులు మాజీ డీలర్ సిద్దేశ్, భైరప్ప, ఆర్ నరసింహారాజు, నిద్రఘట్ట మంజునాథ్, గునే మోరుబాగల్ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారాజు, యంజారప్ప తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత కాకాణికి మూడ్రోజుల పోలీసు కస్టడీ

అక్రమ మైనింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి అప్పగిస్తూ నెల్లూరు జిల్లా కోర్టు గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను, ఈ కస్టడీ కాలంలో న్యాయవాదుల సమక్షంలోనే విచారించాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.నెల్లూరు జిల్లా పరిధిలోని పొదలకూరు పోలీస్ స్టేషన్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై ఈ కేసు నమోదైంది. క్వార్ట్జ్ ఖనిజాన్ని అక్రమంగా తవ్వడం, చట్టవిరుద్ధంగా రవాణా చేయడం, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాలను వినియోగించడం వంటి తీవ్రమైన ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. అంతేకాకుండా, ఈ అక్రమ మైనింగ్‌ను అడ్డుకోవాలని చూసిన గిరిజనులను బెదిరించినట్లు కూడా ఆయనపై అభియోగాలున్నాయి. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడిగా (ఏ4) ఉన్నారు. పోలీసుల కస్టడీ ముగిసిన అనంతరం, కాకాణి గోవర్ధన్‌రెడ్డిని తిరిగి ఆదివారం సాయంత్రం 5 గంటలకు కోర్టు ఎదుట హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు ఆయనను విచారించనున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్ట్ ఆవరణలో మొక్కలను నాటిన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, బి. లీలా వెంకట శేషాద్రి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాది కార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కభర్ది, ఆరవ అదనపు జిల్లా జడ్జి పి. వాసు,కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, కర్నూలు బార్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్ట్ ఆవరణలో మొక్కలను నాటారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని జిల్లా జడ్జి చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. అలాగే ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణమును కాపాడాలని కోరారు.పిల్లలకు విద్యార్థి దశలోనే పర్యావరణము పై అవగాహనా కల్పించాలని కోరారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్




**భూపాలపల్లి జూన్ 05 పల్లె వెలుగు ప్రతినిధి** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌కు చెక్ పెట్టండి%--%పర్యావరణాన్ని కాపాడండి అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామీణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వచ్చే అనారోగ్య సమస్యపై అవగాహన కల్పించేందుకు విస్త ృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

**పర్యావరణ ప్రాధాన్యత,** ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం స్వచ్ఛతేపై ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాలక ృష?, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, పౌర సరఫరాల అధికారి శ్రీనాద్, కెటిపిపి ఎస్ ఈ రామ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం








## భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదాం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపు ఇచ్చారు. గురువారం ఉదయం సునయన ఆడిటోరియంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రక ృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు..అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.. 1972 వ సంవత్సరం లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు.. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో క ృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందువల్ల ప్లాస్టిక్ ని తమ జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, 1/5 వంతు ప్లాస్టిక్ వస్తువులను దాదాపు 9.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని తెలిపారు. దీనిని నివారించే చర్యలు మనం కూడా చేపట్టాలని కోరారు. సముద్రం లో వేల కోట్ల మిలియన్ టన్నుల్లో ప్లాస్టిక్ చేరిపోయిందని, అలాగే భూమి పొరల్లో కూడా చేరిపోయిందని, అందువల్ల నీటి కాలుష్యం తో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు.. సముద్రం, భూమి కాకుండా చివరకు మన శరీరంలో కూడా ప్లాస్టిక్ చేరిపోయి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు రావడానికి కారణం అవుతోందన్నారు..ఇది ఇలాగే కొనసాగిస్తే సహజ వనరులు పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా మనం మేల్కొనవలసిన అవసరం ఉందన్నారు..కావున మనం ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగించే వస్తువులను వాడాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత కోసం విరివిగా చెట్లను పెంపకం చేయాల్సిన అవసరం ఉందన్నారు...మానవుడు పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు చెట్ల అవసరం ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ బద్ధకం వీడి చెట్ల పెంపకాన్ని చేపట్టాలని కలెక్టర్ కోరారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేలా మనందరం చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం క ృషి చేద్దామని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... పర్యావరణం కు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజలు తమ ఇంటిలోని వ్యర్థాలను ఇంటి బయట కాలువల్లో వేస్తున్నారని, ఇందువల్ల నీటి ప్రవాహం ఆగిపోయి దోమలు పెరిగి, ప్రజల అనారోగ్యనికి కారణమవుతోందని తెలిపారు..

కావున ప్రజలు కాలుష్య నివారణకు తగిన సహకారం అందించాలని కోరారు..తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలని కోరారు. ప్రమాదకరమైన వ్యర్థాలను విడిగా అందజేయాలని కోరారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఈ శంకర్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులు నుండి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టామని తెలియజేశారు.

పర్యావరణానికి నష్టం కలిగించే వస్తువులతో, స్లోగన్లతో విద్యార్థులు అనేక వేషధారణ లతో అవగాహన కల్పించారు. పర్యావరణం పరిరక్షణ చేయాలన్న సందేశంతో కళాజాతల ద్వారా, పాటలు, న ృత్యాల ద్వారా చైతన్యం కలిగించారు.. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,ఎస్ ఈ పి సి బి శంకర్ నాయక్ ,పి సి బి ఈ ఈ శంకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు,డి ఆర్ డి ఏ పిడి రమణారెడ్డి, ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రంగమ్మ , విద్యార్థులు , స్వఛ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఎన్ సి సి సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రారంభించి, ర్యాలీలో పాల్గొన్నారు.. పర్యావరణ పరిరక్షణ కు అందరూ క ృషిచేయాలని జేసీ ఈ సందర్భంగా పిలుపు ఇచ్చారు..



# అట్టహాసంగా అంబేద్కర్ కుటుంబం ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు

## కార్యక్రమంలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 05:** మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముంబాగాన అంబేద్కర్ స్మ ృతి వనం నందు అంబేద్కర్ కుటుంబం అమరాపురం సంఘం ఉపాధ్యక్షుడు నాగోనహల్లి శివకుమార్ జన్మదిన వేడుకలు అంబేద్కర్ కుటుంబ సభ్యులు మరియు పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండలంలోని దళిత ఎస్సీ మాదిగ కమ్యూనిటీకి చెందిన 11మంది విద్యార్థిని విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనిపరిచిన వారికి వారి తల్లిదండ్రులతో కలిసి పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి షీల్డ్ అందజేయడం జరిగింది. అనంతరం శివకుమార్ జన్మదిన వేడుకలో భాగంగా ఆయన కేక్ కట్ చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ దళిత విద్యార్థులు మంచి ఉన్నత చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు మరియు జాతికి మంచి పేరు తీసుకురావాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సన్మాన కార్యక్రమమే కోటి రూపాయలు విలువ అంటూ వారిని ఉత్తేజపరిచారు. అనంతరం హాజరైన వారందరూ అంబేద్కర్ శ ృతి వనం కుటుంబ సభ్యుల వారిచే ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. అన్నా ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం లోపిస్తే తనిఖీదారులదే బాధ్యత

## నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత శానిటేషన్ డివిజన్ తనిఖీదారుడిదే బాధ్యత వహించాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? అన్నారు. గురువారం ఆయన శరీన్ నగర్‌లో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు రాకుండా సక్రమంగా నిర్వహించాలని, తనిఖీదారులు, కార్యదర్శులు నిత్యం క్షేత్రస్థాయిలో విస్త ృతంగా పర్యటిస్తూ ఉండాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో, పురమిత్ర యాప్‌లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.



# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం...

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గ ృహం ముందు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మొక్కను నాటారు. వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని , పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడ తాయని , పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.



# 11 న వైఎస్ షర్మిలా రెడ్డి కర్నూలు పర్యటన

## సిటీ ప్రెసిడెంట్ షేక్ జిలాని భాష



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో షర్మిలమ్మ పర్యటనలు ఉన్నాయని వాటిలో భాగంగా కర్నూలు జిల్లాలో ఈనెల 11వ తేదీన సాయంత్రం మూడు గంటలకు షర్మిలమ్మ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తల సమావేశమునకు విచ్చేయుచున్నారని కనుక ఈ సమావేశమునకు కాంగ్రెస్ నాయకులు, నియోజక వర్గాల కోఆర్డినేటర్లు, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయవలెనని జిలాని భాష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాక ృష?, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, ఏ వెంకట సుజాత, ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుభాన్, అబ్దుల్ హై, ఐఎన్టియుసి ఆర్ ప్రతాప్ కిషోర్, గోవిందు, శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అమెరికాలో మన రుచులు అదుర్స్:

న్యూయార్క్ నగరంలో భారతీయ వంటకాలకు అరుదైన గౌరవం దక్కింది. దక్షిణ భారతీయ వంటకాలకు ప్రసిద్ధి చెందిన 'సెమ్మ' రెస్టారెంట్, 2025 సంవత్సరానికి గాను న్యూయార్క్ నగరంలోనే ఉత్తమ రెస్టారెంట్‌గా నిలిచి చరిత్ర స ృష్టించింది. ప్రతిషా'త్మక 'ది న్యూయార్క్ టైమ్స్' ఏటా విడుదల చేసే 100 ఉత్తమ రెస్టారెంట్ల జాబితాలో ఈ మిష్లిన్ స్టార్ రెస్టారెంట్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. గతేడాది (2024) ఇదే జాబితాలో ఏడో స్థానంలో నిలిచిన 'సెమ్మ', ఈసారి ఏకంగా మొదటి స్థానానికి ఎగబాకడం విశేషం. ఈ ఏడాది న్యూయార్క్ టైమ్స్ జాబితాలో ఒక ప్రత్యేకత ఉంది. గతంలో మాదిరిగా 100 రెస్టారెంట్లకు ర్యాంకులు ఇవ్వకుండా, కేవలం మొదటి 10 స్థానాల్లో నిలిచిన రెస్టారెంట్లు

# మాగంటి గోపీనాథ్ అస్వస్థతకు కారణమేంటో చెప్పిన దాసోజు శ్రవణ్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో గుండె సంబంధిత సమస్యకు చికిత్స పొందుతున్నారని, ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వెల్లడించారు. మాగంటి గోపీనాథ్ ఆరోగ్యం గురించి దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే వైద్యానికి స్పందిస్తున్నారని తెలిపారు. వైద్యులు ఆయనను 48 గంటల పాటు పర్యవేక్షణలో ఉంచాలని నిర?యించారని, ఆ తర్వాత ఆయన ఆరోగ్య పరిస్థితిపై అధికారికంగా హెల్త్ బులెటిన్ విడుదల చేస్తారని వివరించారు. ఇటీవల బోరబండ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకుడు మహ్మద్ సర్దార్ ఆత్మహత్య చేసుకున్నారని, ఈ ఘటనతో మాగంటి గోపీనాథ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మీడియాకు తెలిపారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం





## పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు.. గురువారం కర్నూలు నగర శివార్లలోని గార్గేయపురం నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వానమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మ్నొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంబాబు గారు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1972 సంవత్సరం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా డిక్లేర్ చేసినప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.... పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ ను మనం మన దినచర్యలో బాగా ఉపయోగిస్తున్నామని, నియంత్రణ లేకుండా ఎక్కువగా ఉపయోగించడం వల్ల మానవ జాతికి, పర్యావరణానికి సమస్యలు ఏర్పడతున్నాయన్నారు ప్లాస్టిక్ ఉపయోగించి పడేసిన తర్వాత అది విఛిన్నం కాదని, భూమి కింద అలాగే ఉండిపోతుందన్నారు.. దీని వల్ల వర్షం పడినప్పుడు వర్షపు నీరు కింది భూమిలోకి పోదని, తద్వారా గ్రౌండ్ వాటర్ పెరగదన్నారు.. ఈ విధంగా కొన్ని లక్షల మంది, కోట్ల మంది ప్లాస్టిక్ ఉపయోగించి పడేస్తూ ఉన్నారని, ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను ద ృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ ను ఉపయోగించకుండా బంద్ చేయాలన్నారు.. చెట్లు లేకపోతే మానవ మనుగడ ఉండదన్నారు.. భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని వాతావరణం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.. అందువల్ల ప్రతి ఒక్కరూ వీలైనన్ని మొక్కలు నాటాలన్నారు.. పర్యావరణ రక్షణ మనందరి బాధ్యత అన్నారు.. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ ను ఎంత తక్కువగా మనం ఉపయోగిస్తే అంత మంచిదన్నారు.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే మన జీవనశైలిని పర్యావరణాన్ని పరిరక్షించుకునే విధంగా మార్చుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల స్వఛమైన గాలి లభిస్తుందని, కాలుష్యాన్ని తగ్గించగలుగుతామని, తద్వారా సకాలంలో వర్షాలు పడి రైతులు సుభిక్షంగా ఉంటారన్నారు.. పత్తికొండ ఎంఎల్ఏ కే.ఈ.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణం బాగుంటే ఆరోగ్యాలు బాగుంటాయన్నారు.. మన జిల్లాలో పరిశ్రమలు ఉన్నాయని, సంబంధిత పరిశ్రమలకు పొల్యూషన్ కంట్రోల్ స్ట్రిక్ట్ నార్మ్స్ తీసుకొని రావాలన్నారు.. జిల్లాలో ఉన్న ప్రతి పాఠశాలలో మొక్కలు నాటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పిల్లలకు వాటి ప్రాధాన్యత తెలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇళ్ల వద్ద చెట్లు పెంచాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు నగరవనంలో మొక్కలు నాటారు..అనంతరం చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించారు.. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, డిఎఫ్ఓ శ్యామల, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఓ రవిశంకర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీలా, టూరిజం అధికారి విజయ, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపిఎమ్ఐపి పిడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు..

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, గారు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్బంగా ఆసుపత్రి ఆవరణలో గైనిక్ విభాగం మరియు వన్ స్టాప్ సెంటర్ దగ్గర మొక్కలను పెట్టుబడి నాటారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని అని అన్నారు పర్యావరణాన్ని కాపాడుటలో వైద్యులు మరియు వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. అలాగే ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణమును కాపాడాలని కోరారు.ఆసుపత్రి సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థి దశలోనే పర్యావరణము పై అవగాహనా కల్పించాలని కోరారు.ఆసుపత్రి ఆవరణ ప్రతిరోజు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని శానిటేషన్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమానికి ఆస్పత్రి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, డా.కిరణ్ కుమార్, పట్టణ పౌర సంక్షేమ నాయకులు, ఇరిగినేని పుల్లారెడ్డి, రిటైర్డ్ డి.ఎస్.వి, పాపారావు, డిజైనింగ్ ఆర్కిటెక్, రఘునాథ రెడ్డి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, జై చంద్రారెడ్డి, నర్సింగ్ సూపరిండెండెంట్ గ్రేడ్ 2 విమలమ్మ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు
### ప్రతి షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరి
### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇబ్బడిముబ్బడిగా కట్టడాలు ఉన్నాయని, నిర్మాణ విస్తీర?ం తక్కువగా చూపించి పన్ను చెల్లించడం, పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండటం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 లోపు ప్రక్షాళన చేసి, దాదాపు రూ.15 కోట్ల ఆదాయం నగరపాలకకు సమకూరుస్తామన్నారు. అదేవిధంగా ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని అదనపు కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కోవిడ్ వైరస్ పై అన్ని విభాగాల హెచ్చోడిలతో సమీక్ష సమావేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్, డా. శ్రీరాములు, మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదు ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు.లి కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల కోవిడ్ వైరస్ పై అన్ని విభాగాల హెచ్చోడిలతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని ఓల్డ్ గైనిక్ విభాగం లో 20 పడకల తో అన్ని సదుపాయాలతో కోవిడ్ వార్డ్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఆసుపత్రిలో ఒక్కొక్క డిపార్ట్మెంట్ నుంచి ఒక నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఆసుపత్రి నందు అవసరమైన మందులు మరియు వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం జరిగింది అని అన్నారు. కోవిడ్ కేసుల ద ృష్ట్యా ఆస్పత్రిలోని వైరస్ను ఎదుర్కోవడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో కోవిడ్ వైరస్ పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పల్మోనాలజీ, అనస్థీషియా, జనరల్ మెడిసిన్, మరియు మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, పీడియాట్రి ఫ్యాకల్టీతో కూడిన ఎక్స్పర్ట్ కమిటీ టీం ను రెడీ చేసి, ఫ్యాకల్టీ వైద్యులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని కోవిడ్ పరీక్షల కొరకు 99 ఓపి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

**పత్రికాముఖంగా ప్రజలకు విన్నపం**ప్రజలు ప్రతి ఒక్కరూ మాస్కులు మరియు శానిటైజర్ లనుఉపయోగించవలసిన గా కోరడం జరిగింది. అనంతరం వీలైనంతవరకు ఈ వైరస్ నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరిగింద్ది.ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఎవరికైనా సింటమ్స్ ఉన్నవారు జ్వరం, దగ్గు జలుబు ఉన్నవారు



వైద్యులను కలవడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, మెడిసిన్ హెచ్ ఓ డి, డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, పీడియాట్రి హెచ్ ఓ డి డా.విజయనంద్ బాబు, మైక్రో బయాలజీ , అనస్తీషియా హెచ్ ఓ డి, డా.విశాల, ప్రొఫెసర్, డా.సుధీర్, పల్మనాలజీ అసోసియేట్ ప్రొఫెసర్, డా.వేణుగోపాల్ రెడ్డి, , డా.ధమమ్ శ్రీనివాసులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగంజన్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## పక్కా కొలతలతో ఆస్తి పన్ను మదింపు
### ప్రతి షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరి
### నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణాలకు అనుగుణంగా ఆస్తి పన్ను మదింపునకు ఇంటింటి సర్వే చేపట్టి పక్కా కొలతలను తీస్తున్నామని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష? అన్నారు. మంగళవారం ఆయన కొండారెడ్డి సమీపంలోని వెంకట చలపతి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆస్తి పన్ను మదింపు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఇబ్బడిముబ్బడిగా కట్టడాలు ఉన్నాయని, నిర్మాణ విస్తీర?ం తక్కువగా చూపించి పన్ను చెల్లించడం, పట్టణ ప్రణాళిక విభాగంలో అనుమతి లేకుండా నిర్మాణాలు ఉండటం వంటి లోపాలను సరి చేసి పన్ను మదింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 లోపు ప్రక్షాళన చేసి, దాదాపు రూ.15 కోట్ల ఆదాయం నగరపాలకకు సమకూరుస్తామన్నారు. అదేవిధంగా ప్రతి వాణిజ్య షాపు వద్ద రెండు చెత్తకుండీలు తప్పనిసరిగా ఉండాలని, లేనిచో సంబంధిత షాపు ట్రేడ్ లైసెన్స్ రద్దు చేస్తామని అదనపు కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ సిబ్బంది న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలి
### ఎస్ వి మోహన్ రెడ్డి కర్నూలు మాజీ ఎమ్మెల్యే మరియు వైస్సార్సీపీ అధ్యక్షులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో:-** కర్నూల్ నగర పాలక సంస్థ లో పని చేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది నిరసన కార్యక్రమము లో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ సిబ్బంది చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని జీతాలు పెంచి అదేవిధంగా ఇతర తాత్కాలిక సిబ్బందికి లభిస్తున్నట్లు సంక్షేమ పథకాల కూడా అర్హులను చేయాలని కోరారు. ప్రభుత్వం ఇంజనీరింగ్ సిబ్బందిని మరియు శానిటేషన్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ఇతర సిబ్బందికి లభించే విధంగా 69 రోజుల సెలవును కూడా మంజూరు చేయాలని ఉద్యోగంలో మరణించిన వారి కుటుంబాల కు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్మికులకు వైఎస్ఆర్సిపి పార్టీ అండగా నిలుస్తుందని వారికి తమ సంపూర? మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా కార్యదర్శి షరీఫ్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు పట్టా భాష, నేష టౌన్ అధ్యక్షుడు కంటు,బాబు,మధు,శివ, పాల్గొన్నారు...

## ఎవరీ 'మేడమ్ ఎన్'...
## భారత ఇన్‌ఫ్లుయెన్సర్లకు వల!

పాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళా వ్యాపారవేత్త, భారతీయ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను తన దేశానికి రప్పించి, వారిని గూఢచారులుగా మార్చేందుకు పాక్ గూఢచార సంస్థ ఐఎస్ఐ (ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్)కు సహకరిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. లాహోర్‌లో 'జైయానా ట్రావెల్ అండ్ టూరిజం' పేరుతో ఓ ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న నోషాబా షెహజాద్ అనే మహిళ ఈ కుట్రలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఐఎస్ఐ వర్గాల్లో 'మేడమ్ ఎన్' అనే కోడ్‌నేమ్‌తో పిలువబడే నోషాబా షెహజాద్, ఇటీవల అరెస్ట్ అయిన జ్యోతి మల్హోత్రా వంటి పలువురు భారతీయ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు పాకిస్థాన్ పర్యటనలకు ఏర్పాట్లు చేసిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## జేఈఈ అడ్వాన్స్‌డ్2025 అల్ ఇండియా ర్యాంక్
## ప్రతిభ కనబరిచిన పల్లెటూరి ఆణిముత్యం..




**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో గల పెసరవాయి గ్రామంలో మట్టిలో మాణిక్యంల వెలసిన విద్యార్థిగా జైఈఈ మెన్స్ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకు తన ప్రతిభ కనబరిచి 2256 ర్యాంక్ స్థానంలో నిలిచిన విద్యార్థి పెసల జంబులన్న ( ఆర్మీ) పెసల స్వప్న రాణి భర్త ఉద్యోగరీత్యా కలకత్తా నందు ఉద్యోగం చేస్తున్న సమయంలో కూడా తల్లి తనదైన శైలిలో కుమారునికి సలహాలు, విద్యా బుద్ధుల గురించి తెలుపుతున్న వీరి కుమారుడు పెసల విలియం కేర్, ఇంటర్లోను సుమారు 961 మార్కులు సాధించి విజయవాడ శ్రీ భవిష్య జూనియర్ కాలేజ్ నందు మంచి మార్పులతో ఆల్ ఇండియా ర్యాంక్ రావడంతో పెసరవాయి గ్రామంలో తల్లిదండ్రులకు మంచి గౌరవం పేరు పొందే విధంగా ర్యాంక్ సాధించిన విద్యార్థికి కాలేజీ యాజమాన్యానికి తోటి సహచార మిత్రులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తల్లిదండ్రులు తెలియజేశారు, ఈ సందర్భగా తల్లిదండ్రులు కాలేజీ యాజమాన్యానికి విద్యార్థికి ఈ ర్యాంకు రావడానికి క ృషి చేసిన కాలేజీ యాజమాన్యానికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు..

# జిల్లాలో మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలి



## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలి ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లాలో మత్తు పదార్థాల సాగు, రవాణా, వినియోగాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నార్కోటిక్స్ కో ఆర్డినేషన్ (%చీజూ=ఐ%) సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి సాగు,రవాణా, నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకంపై సమావేశంలో చర్చించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని పూర్తిస్థాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. గంజాయి సాగు రవాణాను నియంత్రించడంతోపాటు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు ముఖ్యంగా ఎక్సైజ్, హెల్త్, మున్సిపల్ కమిషనర్ లు వారు నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఈ అంశాన్ని కూడా అజెండాగా చేర్చుకుని అవగాహన పై ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు.. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. గ్రామాల్లో డ్రగ్స్ వినియోగించినా, గంజాయి సాగు చేసినట్లు తేలితే, సంబంధిత విఆర్ఓ తో పాటు సర్పంచ్ తదితర గ్రామ స్థాయి అధికారుల పై కూడా కేసులు పెట్టే అవకాశం ఉందని, అందువల్ల జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.. డ్రగ్స్ నిర్మూలనపై ముద్రించిన పోస్టర్లను ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేయించాలని ఆర్డీవో లను ఆదేశించారు. జనరల్ హాస్పిటల్ లోని ఉన్న డి అడిక్షన్ సెంటర్ కు సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన ఫైల్ రన్ చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అధికారులను ఆదేశించారు.. డి అడిక్షన్ సెంటర్ లో టెస్టింగ్ కిట్స్ లేకపోతే వాటిని కొనుగోలు చేయాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలు,కళాశాలలలో, యూనివర్సిటీల్లో వాల్ రైటింగ్స్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో నిర్దేశించిన ఒక రోజు ప్రతిజ్ఞ కూడా



చేయించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పంట సీజన్ మొదలైనందున గంజాయి సాగు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థ లో ఈగల్ టీం లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 7 %చీణూూ% కేసులను గుర్తించామని, ఈ సంఖ్య తక్కువైనప్పటికీ అలర్ట్ గా ఉండాలని అధికారులను ఆదేశించారు.. విద్యా సంస్థల్లో హోర్డింగుల ఏర్పాటు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జి జి హెచ్ లో ఉన్న డి అడిక్షన్ సెంటర్ యాక్టివ్ గా పని చేయాలని సూచించారు.. మత్తు పదార్థాలను వినియోగించిన వారిని పరీక్ష చేసేందుకు టెస్టింగ్ కిట్స్ ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ సుధీర్ కుమార్, డిఎంహెచ్వో శాంతి కళ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం అవసరం: మండల కన్వీనర్ గణేష్



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 05:** మండల పరిధిలోని కే శివరం పంచాయతీ కూటమి నాయకులు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తో కలిసి గ్రామ పొలిమేరలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ పరిశ్రమలు వాహన కాలుష్యం పూర్తిగా కలుషితం చేస్తున్నాయి గాలి నీరు ఆహారం సమస్తము కలుషితమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ కాలానికి గాలి ఆహారం జీవన మొనగాడకు ఎంత అవసరమో అందరికీ తెలిసిన విషయమై. కానీ చెట్లు పెంపకం పై నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరు చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కే శివరం కూటమి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తెదేపా పంచాయతీ యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్, జనసేన నాయకుడు శివకుమార్ యాదవ్, చెరువు ఆయకట్టు అధ్యక్షుడు వీరమల్లప్ప, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ మరియు గిరీష్, గోవిందప్ప, నాగేష్, శ్రీధర్, ముకుంద, భూత్ ఇంచార్జ్ రమేష్, శేఖర్, మహేష్, తిప్పేరుద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో మరల ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి




## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశంలో మరల ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. గురువారం కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ లో ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి కలెక్టర్ డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాక్సిడెంట్ కేసులను నిర్లక్ష్యంగా తీసుకోకుండా యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి వెళ్లి, రోడ్డు బాగులేకపోవడం వల్ల యాక్సిడెంట్ జరిగి ఉన్నట్లయితే, మరల ప్రమాదం జరగకుండా వెంటనే మరమ్మతులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు... మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగిన యాక్సిడెంట్లకు సంబంధించి కమిటీ, సంబంధిత అధికారులు జారీ చేసిన సూచనలు ఖచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నేషనల్ హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు..ఎల్లమ్మ తల్లి గుడి దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనుల%ఎబ% నెలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ఆదేశించారు....పెద్దపాడు నుండి హైదరాబాద్ ఎన్హెచ్ కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు అంశం మాస్టర్ ప్లాన్ లో ఉందని, అందుకు సంబంధించిన పనులు మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ అభివ ృద్ధి పనులలో పురోగతి తీసుకొనిరావాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు..పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారిచే ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రోగుల అటెండెంట్ ల కోసం అన్ని సౌకర్యాలతో విశ్రమాలయం నిర్మించడానికి ముందుకు వచ్చినా వారికి స్థలాన్ని కేటాయించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ జి జి హెచ్ హాస్పిటల్ ఏవో ను ప్రశ్నించారు.. విశ్రమాలయ పను వెంటనే మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ముందు ఉన్న పండ్ల దుకాణాలకు కూడా హాస్పిటల్ లోపల ఒక స్థలంలో ఏర్పాటు చేసే అంశాన్ని పరిష్కరించాలని కలెక్టర్ కలెక్టర్ జి జి హెచ్ ఏఓ కు సూచించారు. ప్రైవేట్ అంబులెన్సుకు సంబంధించి కమిటీ నిర?యించిన ధరలను ప్రజలకు తెలిసే విధంగా సూచించారు. రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్ ప్రదేశాలలో నేషనల్ హైవే అధికారులు దాదాపు 2 కోట్ల రూపాయల విలువగల పనులను చేశారని కలెక్టర్ నేషనల్ హైవే పిడి లను అభినందించారు.. రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో నేషనల్ హైవే నార్మ్స్ ప్రకారం ప్రమాదాల నివారణకు వీలుగా తీసుకున్న చర్యలకు సంబంధించిన ఫోటోగ్రాఫ్స్ బుక్లెట్ రూపంలో డాక్యుమెంటేషన్ తయారు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..రాళ్లదొడ్డి వద్ద రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి ఎస్డిఫ్ ప్లాన్ కింద కోటి రూపాయలు మంజూరు అయ్యాయని, వాటికి టెండర్ లు పిలుస్తున్నామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.ఆటోలలో ఓవర్ లోడింగ్, మోటార్ సైకిల్ ట్రిపుల్ రైడింగ్, ఇతర



ట్రాఫిక్ వయోలేషన్ లపై చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.హిట్ అండ్ రన్ కి సంబంధించి బాధితులకు నష్ట పరిహారం ఇప్పించాల్సిన కేసులు కర్నూలు ఆర్డీఓ వద్ద ఎక్కువ పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలన్నారు..జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పాఠశాలలు రీఓపెన్ అవుతున్నాయని, ప్రతి పాఠశాలకు సంబంధించిన బస్సులు, వ్యాన్ల ఫిట్నెస్ ను పరీక్షించాలని, వాటిపై నిఘా పెట్టాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. స్టేట్ హైవే, నేషనల్ హైవే లో స్పీడ్ బ్రేకర్ లు అవసరమైన ప్రాంతాల్లో పరితగతిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ పై చాలా వీడియోలు చేశామని, వాటిని నగరంలోని ముఖ్య కూడళ్లలో ప్రదర్శించేందుకు ఒక మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు... అలాగే నాణ్యత కలిగిన బ్రీత్ అనలైజర్ లను కూడా ఏర్పాటు%దీ%చేయాలని ఎస్పీ కోరారు. సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, పంచాయతీ రాజ్ ఈఈ మద్దన్న , ఆర్టీవో భరత్ చౌహన్, అడిషనల్ డీఎంహెచ్వో భాస్కర్, డిసిహెచ్ శ్రీనివాస రావు , జి జి హెచ్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం ,నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎందుకు సృష్టిని సృష్టించావు. -సృష్టిలో నన్నెందుకు పుట్టించావు.




**మంత్రాలయం జూన్05 పల్లె వెలుగు (ప్రతినిధి)** సృష్టిలో నన్నెర్ఘుదుకు స ృష్టించావో అర్థం కాదు. నీమర్మం. ఏమిటి కర్తా నాద్రోహం ఈజన్మను ఇమ్మని అడిగితినా నీస్వర్గం రాసివ్వని కోరితినా నాపై నీకెందుకింత ద్వేషం నేనెంటే నీకెందుకు నిర్లక్ష్యం. మాత ృగరానే రూపొందించి, భువిపై మమ్మల్ని పడవేస్తావు. ఎక్కడో ఎవరినో చూపించి బంధంతో సంకెళ్లు వేసేస్తావు. అస్థిరమైన ఆనందమిచ్చి శాశ్వత ఆవేదనలో ముంచి వేస్తావు.నీ కార్యాలన్నీ నిక్షిప్తం. మాజన్మలు మాత్రం సంక్లిష్టం. నీసూర్యకాంతిని తగ్గించానా. ఆచంద్రుడ్ని ముక్కలునే చేసానా. నీతారల గుంపును చెదరగొట్టి నీనియమానికి భంగం కలిగించానా. నాకాంక్షలు నీవు నెరవేర్చలేదని నీఆంక్షలను నేజవదాటానా ఎందుకు నాపై ఇంతటి కక్ష. మరెందుకేసావు నాకీ శిక్ష. హద్దు మీరి అడిగితే నిన్ను. భూగరరేలోకి నను పంపించు

# పూజ చాలా క్లుప్తంగా చేసుకోవాలంటే

**మంత్రాలయం జూన్05 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఇష్ట దేవతారాధన కానీ కులదేవతారాధన కానీ ఇలా చేసుకోవచ్చు షోడశ ఉపచారాలతో పూజ అర్చన చేయాలి. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితి లలో ఎక్కువ సమయం ఉండటం లేదు అందుకని పంచోపచారాలతో పూజ రోజూ చేసుకోవచ్చు. యాంత్రికంగా చేయడం కన్నా మనసులో భావన బలంగా ఉంటే బాగుంటుంది .ప్రతీరోజు అలా భావన నిలబడడం కష్టమే కనీసం కొన్ని సార్లైనా ఒక ఉపచారంలో నైనా మనసు నిలబడగలిగితే గొప్ప పూజా మందిరంలో ఇష్ట దేవతామూర్తి చిన్న ఫొటో పెట్టుకుని చేసుకోవచ్చు బాహ్య అభ్యంతర సౌచం ఉండాలి .అపవిత్ర పవిత్రోవా యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతర శుచిః పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్ష అని పూజ ప్రారంభంలో అనుకోవచ్చు స్నానం చేసి శుభ్రమైన వస్త్రం ధోవతిలా ధరించి ఉత్తరీయం ఎడమ భుజం మీద వేసుకుని సిద్ధం కావాలి పంచోపచారాలు అంటే అయిదు ఉపచారాలు ధూపం దీపం పుష్పాలతో అర్చన నైవేద్యం, దీపం మూడు వత్తులతో రెండు దీపాలు ఆవు నేతితో కాని నువ్వులనూనెతో వెలిగించాక కుంకుమతో అలంకరించాలి.పుష్పాలతో అష్టోత్తరశత నామాలతో పూజ చేయడం కష్టమైతే కనీసం పదకొండు సార్లు పోనీ అయిదు సార్లు శ్రీరామ జయరామ జయజయరామ అని పటంపై పూవులు వేస్తూ మనసులో స్వామి అక్కడ ఉన్నాడని ఆయన పాదాలపై వేస్తున్నట్లు ఊహ చేయాలి. ధూపం అగరవత్తు వెలిగించాలి. ఇక నివేదన చిన్న బెల్లమ్ముక్క చాలు కదా స్వామి తింటున్నట్లు భావన

తాంబూలం బదులు అక్షతలు వేయవచ్చు భావన ముఖ్యం, హారతి కర్పూరంతో ఇవ్వగలిగితే మంచిది తరువాత నీరువదలాలి పూజ పూర్తి అవగానే ఇది చదువుకోవచ్చు మంత్ర హీనం క్రియాహీనం భక్తిహీనం యత్పూజితం మయాదేవా పరిపూర?ం తదస్తుమే తరువాత ఏతత్ ఫలం సంపూర?ం పరబ్రహ్మార్పణమస్తు అని చిన్న పళ్ళెంలో నీరు వదలాలి ఇలా ఎవరైనా చేసుకోవచ్చు.


# భోజరాజు..సాలభంజికలు!

**మంత్రాలయం జూన్ 05 పల్లె వెలుగు (ప్రతినిధి)** పూర్వం భరత ఖండంలో దక్షిణ మండలాన ధారా నగరాన్ని భోజరాజు పరిపాలిస్తూ ఉండేవాడు. అతని రాజ్యం సకల భోగాలతో, పండిత శ్రేష్టులతో, సకల ధర్మాలు తెలిసిన ప్రజలతో నిత్యం కళ కళ లాడుతూ ఉండేది. భోజరాజు కూడా ప్రజల పట్ల పిత ృ వాత్సల్యంతో, ధర్మము తప్పక, నీతి న్యాయాలకు పెట్టింది పేరుగా నిష్పక్ష పాతంగా పరిపాలించేవాడు. ప్రజలందరికీ ఆప్రభువంటే ఎనలేని భక్తి విశ్వాసాలు ఉండేవి. ఇలా ప్రజారంజకంగా పరిపాలిస్తున్న భోజరాజుకి అడవి మ ృగములు గ్రామాలపై పడి పంటలను నాశనం చేస్తున్నవని, వాటి వల్ల ప్రజలు అపాయం కలుగుతున్నదని వార్త తెలిసింది. వెంటనే భోజరాజు తన ప్రధాన మంత్రి బుధిసాగరుడిని పిలిచి మహామంత్రీ ! అడవి మ ృగాల వలన పంటలు నాశనం అవుతున్నవని, ప్రజలకు అపాయం కలుగుతున్నదన్న విషయం మీకు తెలుసు కదా. తక్షణమే సైన్యం సిద్ధం చేయించండి. నేడే మనం అరణ్యానికి వెళ్ళి ఆ జంతువులని తుద ముట్టిద్దాం అన్నాడు. రాజ్ఞా కాగానే వేటకి సర్వం సిద్ధం అయ్యింది. భోజరాజు సర్వ సైన్య సమేతంగా అడవికి ప్రయాణం అయ్యాడు. అడవికి చేరిన మహారాజు ఎన్నో క్రూరమైన జంతువులని వేటాడాడు. ఎన్నో పులులు, ఎలుగులు భోజ మహారాజు భాణాలకి ఎర అయ్యాయి. అలా అన్ని మ ృగాలని వేటాడి సర్వ సైన్య సమేతుడై రాజ్యానికి తిరుగు ప్రయాణం అయ్యాడు. తిరుగు ప్రయాణం వేళకు మధ్యాహ్నం అయ్యింది. భోజరాజుతో సహా మిగిలిన సైన్యానికి కూడా విపరీతంగా ఆకలి వేయసాగింది. అదే సమయంలో వారికి దారిలో ఒక కోతకు వచ్చిన సజ్జ చేను కనపడింది. దానిని శ్రవణభట్టు అనే బ్రాహ్మణుడు కాపాలా కాస్తున్నాడు. పంట కోతకు రావటంతో పొలము మధ్యలో ఒక పెద్ద మంచె కట్టుకొని వడిసెల తిప్పి పక్షులని బెదర కొడుతున్నాడు. అతడు దూరం నుంచి వస్తున్న సైన్యాన్ని, ముందుగా వస్తున్న భోజరాజుని చూసి తన జన్మ ధన్యమైందని అనుకుని మంచ పైనుండే మహా ప్రభూ ! వందనాలు. తమరి రాకతో నాజీవితం ధన్యమయింది. మీరు నాకోరిక మన్నించి ఈపూట నాఆతిధ్యం స్వీకరించండి అన్నాడు. అస్సలే ఆకలితో ఉన్న మహారాజుకు మిగిలిన వారికి ఆ మాటలు అమ ృతం పోసినట్లయింది. వారు సంతోషంగా ఒప్పుకున్నారు. అప్పుడు శ్రవణభట్టు మహారాజా ! తమరు నాపొలంలో ఉన్న ఆమహా వ ృక్షం క్రింద విశ్రాంతి తీసుకోండి. ఆపక్కనే ఉన్న బావిలోని నీరు కొబ్బరి నీళ్ళలా తియ్యగా ఉంటాయి. కొంచం సేద తీరాక నా పొలంలో ఉన్న సజ్జలు మీకు కావలసినంత తినవచ్చును అన్నాడు.అందుకు ఒప్పుకున్న మహారాజు సైన్యంతో సహా చెట్టుకింద చేరి మంచినీళ్ళు తాగి కాసేపు విశ్రమించటానికి పూనుకున్నారు. ఇంతలో శ్రవవణభట్టు మహా ప్రభూ ! నావంటి పేద బ్రాహ్మణుడి కోరికను మన్నించి మీ గొప్పతనాన్ని చాటుకున్నారు. అందులకే కదా మిమ్ములను ప్రజలకి దైవ సమానులు అయ్యారు. దయచేసి మీరంతా వచ్చి నాపొలములో చక్కగా పండిన సజ్జలను తనివి తీరా ఆరగించండి. ఒక వేళ సజ్జలు ఎవరికైనా ఇష్టం లేకపోతే పక్కనే ఉన్న నా దోసతోటలో మంచి దోస పండ్లు ఉన్నాయి. ఎవరికి ఏది కావలనో అది తినండి. అన్నాడు. ఆ మాటలకు సంతోషించిన మహారాజు వారి సైన్యం పొలంలోని సజ్జలు, దోసపండ్లు ఎవరికి కావలసినది వారు కోసుకొని తినటం ప్రారంభించారు. ఇంతలో ఏదో పనిమీద మంచె మీదనుంచి దిగిన శ్రవణభట్టు మంచె దిగగానే పొలంలో సజ్జలను దోసపండ్లను తింటున్న సైన్యాన్ని చూసి కోపంతో ఔరా ఎంత ఘోరం ! పట్టపగలు నేను పొలానికి కాపలా ఉన్న సంగతి కూడా పట్టించుకోకుండా నాపొలం అంతా నాశనం చేస్తున్నారే. ఇది భోజుని రాజ్యం. ఇక్కడ అన్యాయానికి తావు లేదు. ఈవిషయం మహారాజుకు తెలిస్తే మిమ్మలను కఠినంగా శిక్షిస్తారు. నాశనం చేసింది చాలుగానీ ఇంక వెళ్ళండి. లేకపోతే మీప్రాణాలు మీకు దక్కవు. అంటూ అరిచాడు. ఆమాటలు విన్న మహారాజు సైన్యం ఆశ్చర్యపోయారు. మహారాజునై నేను ఈ విధంగా ప్రవర్తించటం సరి కాదు. అనుకుని సైన్యంతో తిరిగి పోవటానికి సిద్ధం అయ్యాడు. ఈలోగా మళ్ళీ మంచె మీద చేరిన శరవణభట్టు, వెనుతిరిగి పోతున్న సైన్యాన్ని చూసి అయ్యలారా ! అప్పుడే మీకడుపులు నిండాయా? మిమ్ములని చూస్తే మీరు సరిగ్గా తినలేదనిపిస్తోంది. నావల్ల ఏదైనా పొరపాటు జరిగితే క్షమించండి. దయచేసి అర్ధాకలితో మాత్రం వెళ్ళకండి అన్నాడు దీనంగా. ఇలాగ శ్రవణభట్టు రెండుసార్లు మంచె దిగినప్పుడు ఒక విధంగా మంచెమీద ఉన్నప్పుడు ఒక విధంగా ప్రవర్తించటం గమనించిన భోజరాజు మహామంత్రి బుధిసాగరుని పిలిచి మహామంత్రీ ఈ బ్రాహ్మణుది ప్రవర్తన విచిత్రంగా ఉంది. ఈతనికి మతికానీ చలించలేదు కదా! ఇతను మంచె మీద ఉన్నప్పుడుచాలా వినయంగా మంచివాడుగా ప్రవర్తిస్తున్నాడు. మంచె దిగ గానే హటాత్తుగా మారుతున్నాడు. ఇది ఆమంచె ప్రభావమా లేక ఇతనికు మతి లేదా? అని అడిగాడు. అందుకు మహామంత్రి మహారాజా ! నాకు మాత్రం ఇదేదో మంచెకి సంబంధించినదిగా తోస్తోంది. ఆమంచె ఉన్న స్థల ప్రభావం వలనే అతను అలా ప్రవర్తిస్తూ ఉన్నాడు అన్నాడు. సరే ఇదేదో మనమే స్వయంగా తేల్చుకుందాము అనుకున్న మహారాజు శ్రవణ భట్టుని పిలిచి బ్రాహ్మణోత్తమా ! తమరు మామీద జాలి చూపించి మాఆకలి భాదను తీర్చారు. కానీ మావలన మీ పొలం నాశనం అయ్యింది. అందుకు ప్రతిఫలంగా మీకు ఐదు గ్రామాలు, ఒక చేను ఇస్తాను . దయచేసి ఈపొలాన్ని మాకు ఇవ్వండి అన్నాడు. ఆమాటలు విన్న బ్రాహ్మణుడు ఆనందంతో మహాప్రభూ ! తమరు దయతో అంతగా అనుగ్రహిస్తే ఎలా కాదనగలను? తమకు ఏది ఉచితం ఐతే అలాగే చెయ్యండీ అన్నాడు. ఆవిధంగా ఆస్థలం రాజుకి స్వాధీనమయింది.

వెంటనే మహారాజు ఆమంచె ఉన్న స్థలాన్ని తవ్వించటానికి ముహూర్తం పెట్టించి అక్కడ పూజలు జరిపి తవ్వకం మొదలు పెట్టాడు. కొంత సేపటికి అక్కడనుంచి ఒక అదుతేమైన సింహాసనం బయటపడింది. ఆసింహాసనం పుర్తిగా బంగారంతో చేయబడి ధగధగా మెరిసిపోతోంది. సింహాసనం మొత్తం వజ్రాలు, పగడాలు మొదలైన అమూల్య రత్నాలతో పొదగబడి ఉంది. ఆసింహాసనానికి 32 మెట్లు ఉన్నాయి. ఒక్కొక్క మెట్టు మీద ఒక సాలభంజిక (ప్రతిమ)ఉన్నది. ఆసింహ ఆసనాన్ని వరి?ంచటానికి మాటలు చాలవు. దానిని చూసిన భోజరాజు ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాడు. ఆసింహాసనాన్ని అత్యంత వైభవంతో తన నగరానికి తరలించి దానికిఅభిషేకాదులు చేయించాడు. తరవాత బ్రాహ్మణులకు అన్నదాన భూదాన, గోదానములు చేసి, తాను దేవేంద్ర వైభవంతో మిక్కిలి ఉత్సాహంతో ఆసింహాసనాన్ని ఎక్కటానికి బయలుదేరాడు. అలా బయలుదేరి మొదటిమెట్టు మీద కాలు పెట్టేలోగానే ఆ సింహాసనానికి గల 32 ప్రతిమలు చప్పట్లు కొట్టి పకపకా నవ్వాయి. ఆవింతకి అబ్బురపడ్డ భోజరాజు ఓప్రతిమలారా మీరెవరు? ఈసింహాసనం ఎవరిది? మీరలాగు చప్పట్లు కొట్టి ఎందుకునవ్వారు? నేను ఈ సింహాసనానికి తగిన వాడను కానా? అని ప్రశ్నించాడు. అందుకు మొదటి మెట్టులోని ప్రతిమ మహారాజా నా పేరు వినోదరంజిత ప్రతిమ. నేను ఈమొదటిమెట్టుకు అధికారిని. తమరు ఈ సింహాసనాన్ని అధిరోహించటానికి అర్హుదుని కానా అని ప్రశ్నించారు. అందుకు నేను చెప్పబోయేది తమరు వినవలెను. పూర్వం ఈ సింహాసనాన్ని విక్రమాదిత్యుడు అనే సార్వభౌముడి అలంకరించి తన మంత్రి అయిన భట్టితో సుమారు 2000 ఏళ్ళు రాజ్యం పాలించాడు. అతని గుణగణాలు వరి?ంచనలవి కాదు. అతను పరమ సాహసోపేతుడు. అసమాన ధైర్య పరాక్రమాలు కలవాడు. ఆ మహారాజు కాలము తరువాత దీనిని అధిరోహించే అర్హులు ఎవరు లేకపోటం చేతనే ఇది భూమిలోకి క్రుంగింది. విక్రమాదిత్యుని గుణాలలో వెయ్యోవంతు గుణాలు మీకు ఉన్నా మీరు ఈ సింహాసనాన్ని అధిరోహించటానికి అర్హులు. అందుచేత దీనిని అధిరోహించిన విక్రమాదిత్యుని గురించి వివరించటం ఎంతో అవసరం అన్నది. అందుకు భోజరాజు ఓవినోదరంజితా నాకు ఆమహానుభావుని గురించి తెలుసుకోవాలని చాలా కుతూహలంగా ఉంది. దయచేసి నాకు తెలియ చేయండని వేడుకున్నాడు.

అలా ఒక్కొక్క ప్రతిమా చెప్పిన 32 కథలే ఈనాడు భట్టి విక్రమార్క కథలుగా భేతాళ కథలుగా ప్రాచుర్యం పొందాయి. ఇంకో విషయం ఏమిటి అంటే 32 సాలభంజికలకు 32 పేర్లు ఉన్నాయి. అవి ఏమిటి అంటే

1.వినోదరంజిత 2.మదనాభిషేక 3.కోమలవల్లి 4.మంగళ కళ్యాణి 5.మంత్రమనోరమ6.శ ృంగార మోహనవల్లి 7. 8. 9. 10. 11. విద్వత్శిరోమణి 12.శాంతగుణవల్లి 13. సూర్యప్రకాశవల్లి 14. పూర?చంద్రవల్లి 15. అమ ృతసంజీవివల్లి 16. క ృపాపరిపూర?వల్లి 17. కరుణాకరవల్లి 18. పరిమళమోహనవల్లి 19. సద్గుణవల్లి 20. సుందరవినోదవల్లి 21. కనకరంజితవల్లి 22. పంకజవల్లి 23. అపరాజితవల్లి 24. మనోరంజితవల్లి 25. స్వర?కాంతవల్లి 26. సకలకళావల్లి 27. మాణిక్యవల్లి 28. మనునీతివల్లి29. సంప్రదాయవల్లి 30. రుక్మిణీవల్లి 31. నీతివాక్యవల్లి 32.్ఞనప్రకాశవల్లి.



# నారాయణ, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థల నీచమైన సంస్కృతి పై చర్యలు తీసుకువాలి

**ఒకే విద్యార్థుల జెఈఈ అడ్వాన్స్ ఫలితాలను రెండు విద్యాసంస్థలు ప్రకటించుకోవడం సిగ్గు చేటు....**

**నారాయణ చైతన్య యాజమాన్య ఆస్తులపై ఐటి దాడులు నిర్వహించాలి**

**తక్షణమే విద్యాసంస్థల అధినేతలపై చీటింగ్, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...**

**తల్లిదండ్రులారా ఈ విద్యాసంస్థలను బహిష్కరించండి...**

**ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడపలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ వద్ద ఆందోళన...**

కడప పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 5నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల మోసపూరిత ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని బహిరంగంగా తెలిందని వారి ఆస్తులపై ఐటి దాడులు చేపట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని %=వాళీ% రాష్ట్రం అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్ తెలిపారు. గురువారం కడపలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ వద్ద ఆర్.ఎస్. ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల మోసాలు మరొకసారి బట్టబయలు అయ్యాయని, జెఈఈ అడ్వాన్స్ ఫలితాలు ప్రతి సం. మాదిరిగానే ఎవరికో వచ్చిన ర్యాంకులను తమ కళాశాలల్లో వచ్చినట్లు గా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటనలు ఇవ్వడంలో వారి మోసం బయట పడిందన్నారు.కార్పొరేట్ మాయాజాలం, ఎప్పటికీ మానుకోనని మోసపు ప్రకటనలు చేస్తున్నారుఈ నెల 3వ తేదీన ప్రధాన పత్రికల్లో నారాయణ, చైతన్య కార్పొరేట్ కాలేజ్ లు %జీజుజు% అడ్వాన్స్ ఫలితాల లలో ఇచ్చిన ప్రకటనలు అల్ ఇండియా 3 ర్యాంక్ మజీద్ హుసైన్ అండ్ 6 ర్యాంక్ అక్షత్ %జ%. సేమ్ ర్యాంక్స్ సేమ్ హాల్ టికెట్ నంబర్స్. ఇద్దరు నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. ఇంకా లోనికి వెళ్లి పరిశీలిస్తే 23,27,30, 37. 34 వ ర్యాంక్ పరిశీలిస్తే ఒకే హాల్ టికెట్ నెంబర్ పేర్లు వేరు ఇలా కూడా ఉంటాయా ఈ మోసాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విచారణ చేయాలని, ఈ కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు అడ్డదారిలో ఫలితాలను ప్రకటించుకోవడమే కాకుండా, ఇంకా చాలా అక్రమాలకు పాల్పడ్డారని వాటి పై విచారణ జరపాలన్నారు... సాక్షాత్తు రాష్ట్రం మంత్రిగావున్నా నారాయణ తమ విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలతో విద్యార్థులను మోసం చేస్తున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నారాయణ స్కూల్స్, కాలేజీ లల్లో విద్య కంటే వ్యాపరమే ప్రధాన లక్ష్యం అయిందని దానికోసం విద్యార్థుల తల్లిదండ్రులను మోసాలతో ఆకర్శించి.. ఇంటర్ బోర్డు స్కూల్ ఎడ్యుకేషన్ నిబంధనలను గాలికి వదిలేసి ఇంజనీరింగ్, మెడికల్ కు అడ్వాన్స్ కోర్స్ లు అంటూ విద్యార్థుల




తల్లిదండ్రులను మోసం చేస్తూ శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు స్కూల్ ఎడ్యుకేషన్ నుండి కొత్త కొత్త కోర్స్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఒక్కఉమ్మడి కడప జిల్లా లోనే 40కి పైగా శ్రీ చైతన్య స్కూల్స్, రెసిడెన్షల్స్ స్కూల్స్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 100కోట్ల విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఇదే విధంగా రాష్ట్రం దేశవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలు వేల కోట్ల విద్యా వ్యాపారం తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, వీటిపైన సిబిఐ విచారణ జరపాలని, విద్యా వ్యవస్థను నాశనం చేసే ఈ విద్యా మోసగాళ్ళ ఆటలు కట్టాలని డిమాండ్ చేశారు. జెఈఈ అడ్వాన్స్, నీట్, ఇంటర్, పదవ తరగతి ఇలా ప్రతి ర్యాంకులను నయానో, భయానో కొనుగోలు చేయడమో, మోసం చేస్తూ ఏదోకటి ఎక్కడో ర్యాంకులు వస్తే వాటిని రాష్ట్రం అంత ప్రచారం చేసుకుంటున్నారని వీటిపైన వీరి అక్రమాలను ఒక్కొకటిగా %=వాళీ% బయటికి తీసి ప్రత్యేక ఆందోళన నిర్వహిస్తామని విద్యార్థుల పక్షాన, విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో %=వాళీ% జిల్లా అధ్యక్షులు సాయి కౌన్సిల్ సభ్యులు సన్నీ,శ్యాం,ఆదిత్య, సాగర్, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ- ప్రతి ఒక్కరి బాధ్యత

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం





దూవురు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 5 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందరరేగా గురువారం మండల పరిధిలోని నీలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘ నాయకుడు కారపురెడ్డి సంజీవరెడ్డి,దువ్వూరు టౌన్ అధ్యక్షులు పాపినేని రాంబాబు లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూపర్యావరణం అనేది మన చుట్టూ ఉన్న సహజ వాతావరణం. ఇందులో గాలి, నీరు, భూమి, వ ృక్షజాతులు, జంతుజాలం, మానవులు భాగమై ఉన్నాయి. పర్యావరణం మన జీవనానికి ఆధారం. ప్రతి జీవికి అవసరమైన వనరులను అందిస్తుంది.నీరు, గాలి, నేల వంటి సహజ వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం మరియు వ ృథా చేయకుండా జాగ్రత్త వహించడం వ ృక్షసంపద పెంపొందించడం, చెట్లు నాటడం ద్వారా ఆక్సిజన్ స్థాయిలను పెంచడం, గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడం.పర్యావరణానికి హాని కలగకుండా ఆర్థిక, సామాజిక అభివ ృద్ధిని సమతుల్యం చేయాలన్నారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి ప్రజలకు ఉచితంగా మొక్కల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు రేణుకా దేవి, వెంకటేశ్వర రెడ్డి,ఈ సి ఇందిరా ప్రియాంక,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ సుచరిత,మణి,లింగారెడ్డి,సురేఖ, ఈశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ముదుమాల శివశంకర్ రెడ్డి, వన సంరక్షణ సమితి ప్రెసిడెంట్ ముదుమాల మల్లారెడ్డి, శ్రీ కోన వల్లభరాయ స్వామి దేవస్థానం చైర్మన్ గాలి సూర్యనారాయణ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ టీడీపీ నాయకులు బాలిరెడ్డి,రాఘువ,డాక్టర్ మల్లేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న కడప జిల్లా మాల మహానాడు అధ్యక్షులు జేష'ది భాస్కర్.....




ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందరరేగా కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఫార్మా కాలేజీ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో మాల మహానాడు అధ్యక్షులు జేష'ది భాస్కర్ మాట్లాడుతూ....... ప్లాస్టిక్ వ్యర్థాలు నేల మరియు నీటిని కలుషితం చేస్తాయని మురుగు కాలువను అడ్డుకుంటాయని మరియు వన్య ప్రాణుల కు నష్టం కలిగిస్తాయని అందువలన ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్ల నరికివేతను అడ్డుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని దీనికోసం మా మాల మహానాడు తరపున కూడా అవగాహన కల్పిస్తామని ఆయన ఈ కార్యక్రమం ద్వారా పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించాలి

**ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల నుండి సిబ్బంది సొమ్ము వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**ప్రభుత్వ వైద్యులు సేవా భావంతో రోగులకు సేవలు అందించాలి:.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరంచీఫ్ బ్యూరో జూన్ 5 పల్లె వెలుగు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వైద్యాధికారులు, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు, సూపరింటెడెంట్లుతో ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాలు, రోగులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలు కల్పన, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు కాన్పులు చేసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలని, వారికి ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తూ వారు తీసుకునే పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. గడిచిన రెండు నెలలలో ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల ప్రసవాల గురించి ఆసుపత్రి వారీగా సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు రోజువారి వచ్చే రోగుల సంఖ్య పెరగాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆస్పత్రులలో రోగులకు అందించే మందులు ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి వైద్యం అందించాలని, తప్పనిసరి పరిస్థితి అయితేనే వేరే ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో మంచినీటి సదుపాయం, టాయిలెట్స్ ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న నిధుల నుండి రోగులకు వైద్య చికిత్స అందించేందుకు గాను అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలు చేసుకోవచ్చు అన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల నుండి సిబ్బంది డబ్బులు వసూలు చేయరాదని, అలా వసూలు చేస్తున్నట్టు నా ద ృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. దివ్యాంగుల కొరకు నిర్వహించే సదరం క్యాంపులలో డాక్టర్లు, సిబ్బంది ఓపికగా ఉండి శ్రద్ధతో వారికి సేవలు అందించాలన్నారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని, సెలవుపై వెళ్లాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు అందుకున్న వైద్య సేవలు, మందుల సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రోగుల నుండి సొమ్ము వసూలు వంటి అంశాలపై ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని, దీని ద్వారా జిల్లా ఆసుపత్రుల ప్రతిష్ట ముడిపడి ఉంటుందని కావున వైద్యాధికారులు, సిబ్బంది



క్రమశిక్షణతో, సేవాభావంతో పనిచేసి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభ్యున్నతికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మార్గదర్శకులను ఎంపిక చేసి వారికి సంబంధించిన వివరాలు వెబ్ సైట్లో పొందు పరిచి బంగారు కుటుంబాలతో అనుసంధానం చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. ఈ వీడియో కానారేన్స్ లో డిస్టిక్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, జిల్లా కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి గణపతిరావు, జిల్లా హ్యాండ్లూమ్, టెక్ష్టైల్స్ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్



చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 5 : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణములో మొక్కలు నాటారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం గా జరుపుకుంటామని నేటి పారిశ్రామికీకరణ యుగంలో పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా చెట్లను విచక్షణ రహితంగా నరికి వేయడం వల్ల పర్యావరణం దిగజారిపోయిందని, దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలో వేగంగా మార్పులు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రపంచం మొత్తం శీలుతున్న పర్యావరణ సమద్వత జరుగుతున్న కాలుష్యాలతో పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమస్యల నుంచి అధిగమించడానికి ఏకైక మార్గం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణాన్ని పచ్చగా మార్చడం, చెట్ల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించినప్పుడే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ భాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ జి ఎన్ కోదండరామయ్య, లైబ్రేరియన్ డా. శరవణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాధవన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గంగాధరన్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ( పి ఆర్ ఓ ) ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రెండవ రోజు ఉత్సవమూర్తుల గ్రామోత్సవం



కొత్తపల్లి- పల్లె వెలుగు : మండల పరిధిలోని బట్టువారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసుంకులాపరమేశ్వరి, పోతురాజు సహిత నాభిశిల విగ్రహ ప్రతిష' మహోత్సవంలో భాగంగా రెండవ రోజు గురువారం ఉత్సవమూర్తుల విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం గణపతిపూజ, ప్రభాతపూజ, అభిషేకాలు, యంత్రజపములు, దీక్షాహోమం, ఆవాహితా దేవతా హోమాలు పండితులు నిర్వహించారు. సాయంకాలం సమయంలో గ్రామదేవత, పరివారదేవతల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధాన్యాధివాసం, శయ్యాధివాసం, పుష్పాదివాసం, రక్షాహోమం, దీక్షా హోమం, ప్రదోష పూజ, మంగళ హారతి, పుష్పనీరాజనం, తీర్థప్రసాద వినియోగం, ఆశీర్వచనం వంటి విశేష పూజలు చేశారు. గ్రామోత్సవంలో భాగంగా భజన బ ృందం చెక్కభజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## ( గ్రంథాలయంలో బహుకరణ వేసవి విజ్ఞాన శిబిరము ముగింపు వేడుకలు)



నందవరం పల్లె వెలుగు జూన్ 5 నందవరం శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారి వై శివరామప్రసాద్ బహుకరణ ఆధ్వర్యంలో గత నెల 28-04-2025 తేదీ నుండి ఈ నెల 05-06-2025 తేదీ వరకు దాదాపు 40 రోజులుగా జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ఈరోజు అనగా తేదీ :- 05-06-2025 న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం ఆశా వర్కర్ బి.క్లాపన, రామ్ లక్ష్మి లో భాగంగ 35 మేము విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనము గావించి తదుపరి ముగింపు వేడుకల్లో భాగంగా గ్రామ పంచాయతీ విజయ లక్ష్మి , ఖైజర్ ముజాహిద్, బి. మైజ్నాల్, విద్యార్థులకు సర్టిఫికెట్ల బహుకరించారు . ముఖ్యముగా మీరు ప్రతి దినం చదవడం మర్చిపోవద్దని చదవడం వల్ల జ్ఞానం అభివ ృద్ధి చెందుతుందని హితము పలికారు. ప్రతి దినం గ్రంథాలయాన్ని దర్శించి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని గ్రంథాలయ అధికారి హితము పలికారు. తదుపరి వీరికి స్వీట్స్, పద పరీక్ష. పెన్సిల్ బాక్స్. రంగు. పెన్ , గ్రంథాలయ అధికారి వై శివరామప్రసాద్ శాఖ గ్రంథాలయం నందవరం . అందజేశారు.

## గ్రామంలో ప్రశాంతతే మా లక్ష్యం



## డీఎస్పీ రామాంజీ నాయక్

వెలుగోడు, జూన్ 5, పల్లె వెలుగు: బక్రీద్ పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నదే పోలీసుల ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) రామాంజీ నాయక్ స్పష్టం చేశారు. వెలుగోడు పట్టణంలోని రోఖియాబి దర్గా వద్ద బుధవారం నిర్వహించిన శాంతి సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, "గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణలో యువత, ప్రజాప్రతినిధులు, మతపెద్దల భాగస్వామ్యం అత్యంత అవసరం. పండుగ సందరరేగా ఎటువంటి అపోహలు లేకుండా, మతసామరస్యంతో వేడుకలు జరుపుకోవాలి" అని సూచించారు. "మీ సహకారం ఎంతో ముఖ్యం. సమస్యలు ఉంటే నేరుగా మా ద ృష్టికి తీసుకురావాలి. చిన్న విషయాలను పెద్దదిగా మార్చే ప్రయత్నాలు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకుంటాం"లి అంటూ ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ సురేష్ బాబు, లాయర్ సిద్దిక్ అహ్మద్ మోమీన్ రసూల్ , హిదాయత్ అలీ, ఇలియాస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు. వారు కూడా ప్రజలకు శాంతియుత పండుగల నిర్వహణపై సూచనలు చేశారు. గ్రామ పెద్దలు, మతపెద్దలు, యువకులు కూడా సమావేశానికి హాజరై, తమ అభిప్రాయాలను వెల్లడించారు.పోలీస్ శాఖ తరఫున పండుగ సందరరేగా చేపట్టే భద్రతా చర్యలు, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను ఈ సందరరేగా అధికారులు వివరించారు. పండుగను పరస్పర గౌరవంతో, మానవతా విలువలతో

## పంచభూతాల సాక్షిగా ఒక్కటైన తుడుం నాగమోహన్ తనూజ యువ జంట.

రుద్రవరం ప్రతినిధి జూన్ 05 (పల్లె వెలుగు): గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం మండల పరిధిలోని నల్లమల అడవిలో గల శ్రీ గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో తుడుం నాగమోహన్ తనుజ గారి వివాహం పంచభూతాల సాక్షిగా స్వామి వారి ఆశీస్సులతో నూతన జంట ఒకటయ్యారు. వార్తా విలేకరి నాగరాజు గారి సోదరుడు తుడుం సుబ్బరాయుడు లచ్చుమ్మ గారి కనిష్ట కుమారుడు నాగమోహన్ తనూజల వివాహానికి పలువురు అధికారులు ప్రముఖులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పచ్చని నల్లమల అడవి అందాలు ఆహ్లాదకరమైన వాతావరణం లో భూవిపై వెలసిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో భువి పై పంచభూతాలు ఆశీర్వదిస్తున్నట్లుగా ప్రక ృతి సౌందర్యం మధ్య నూతన జంటను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు పిల్ల పాపలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తూలతూగాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి పలు రకాల రుచికరమైన వంటలు వడ్డించి వార్త విలేఖరి నాగరాజు ఆతిథ్యం కల్పించి అభిమానాన్ని చాటుకున్నారు.



## బిలకల గూడూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

గడివేముల మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో గురువారం నాడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందరరేగా గ్రామంలోని సచివాలయం వద్ద టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మరియు జయప్రకాశ్ రెడ్డి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఫరూక్ గ్రామ టిడిపి మైనారిటీ నాయకులు షేక్ నజీర్ అహ్మద్ ( వలి) గ్రామ సర్పంచ్ నారాయణ వీరి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది ఈ సందరరేగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సచివాలయ ఉద్యోగులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వెలుగోడులో మొక్కల నాటే కార్యక్రమం



**వెలుగోడు, పల్లె వెలుగు జూన్ 5, 2025:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగోడు మండలంలోని లికేజీబీవీ మోడల్ స్కూల్ %ు% జూనియర్ కాలేజీలి ఆవరణలో "ఏక్ పెడ్ మా కె నామ్ 2.0" కార్యక్రమం సందర్భంగా ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించబడింది. ప్రక ృతిని పరిరక్షించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా లిఅన్నారపు శేషిరెడ్డి, లిలిఅన్నారపు సీతమ్మ, మండల అధ్యక్షుడు లిలిఅబ్దుల్ కలాం, టౌన్ ప్రెసిడెంట్ లిలిమోమీన్ రసూల్, లిలిడా. జాకీర్ హుస్సేన్, ఎంపీడీవో లిలిమధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో లిలిశ్రీనివాసులులి గారులు పాల్గొని మొక్కలు నాటారు. వారు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేలా సందేశాలు ఇచ్చారు. పరిసరాలను ఆకుపచ్చగా మార్చేందుకు విద్యార్థులు నినాదాలతో జోష్‌కి రావడం, మహిళా సంఘాలు పర్యావరణపట్ల తమ సంఘీభావాన్ని ప్రకటించడం ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి. మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులకే అప్పగించడం ద్వారా తరం తరం ఆకుపచ్చ భూమికి బాటలు వేయాలని నిర్వాహకులు తెలిపారు అలాగే వెల్పనూరు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు, గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తున్న పోతం క ృష? రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న శ్రామికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు



అన్నరపు శంకర్ రెడ్డి, ధర్మారెడ్డి, అంకిరెడ్డి, పరమేశ్వర్ రెడ్డి లతో పాటు గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ మరియు సచివాలయ సిబ్బంది సైతం చురుకుగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని, ప్రతి గ్రామంలో గ్రీన్‌కవర్ పెంచే ప్రయత్నాలు కొనసాగించాలని అధికారులు తెలిపారు. మొక్కల సంరక్షణకు గ్రామస్థులు సహకరించాలని కోరారు.

# కల్యాణదుర్గంలో ధర్మప్రచార కార్యక్రమము





**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 05 (పల్లె వెలుగు )** హిందూ ధర్మప్రచారంలో భాగంగా ఈ రోజు (05.06.2025) దేవస్థాన ధర్మప్రచారం ద్వారా అనంతపురంజిల్లా, కల్యాణదుర్గంలో శ్రీస్వామిఅమ్మవార్ల శోభాయాత్ర, శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం జరిపించబడుతున్నాయి. కాగా ఈ ఉదయం కల్యాణదుర్గంలోని వాల్మీకి కూడలి నుండి బసవేశ్వరస్వామివారి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించబడింది. ఈ శోభాయాత్రలో కోలాటం, గొరవన ృత్యం, డోలు వాయిద్యాలు మొదలైన పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి. అధిక సంఖ్యలో స్థానికులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ రాత్రి బసవేశ్వరస్వామి ఆలయం వద్ద శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం జరిపించబడుతోంది. కళ్యాణోత్సవంలో కల్యాణదుర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్రబాబు, అధిక సంఖ్యలో స్థానిక భక్తులు పాల్గొన్నారు.





# నేటి నుండి ప్రారంభమయ్యే డిఎస్సీ పరీక్షలకు సర్వం సిద్ధం..

**కంట్రోల్ రూమ్ నెంబర్లు 9030723444, 9505644555..**

**ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, గడియారాలు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవు..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

**ఏలూరు చీఫ్ బ్యూరో ,జూన్,05 పల్లె వెలుగు** జిల్లాలో ఈ నెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించే మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ప్రతిరోజు రెండు సెషన్ల లోపరీక్షలు జరుగుతాయన్నారు. ఆన్ లైన్ విధానంలో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఈ పరీక్షలకు 17,584 మంది హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు లేదా వివరణల కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్లను 9030723444, 9505644555 సంప్రదించవచ్చున్నారు. ఉమ్మడి జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 6వ తేదీ నుంచి 30వ తేదీ వరకు వట్లూరు సిద్ధార్థ క్విస్ట్ సిబిఎస్ఈ స్కూల్, వట్లూరు సర్ సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోను మరియు ఈనెల 16 నుంచి 22 వరకు దుగ్గిరాలలోని ఏలూరు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాల్ టిక్కెట్ లో పేర్కొన్న అన్ని నిబంధనలు, సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంటన్నర ముందుగా హాజరుకావాలని, హాల్ టిక్కెట్‌తోపాటు తప్పనిసరిగా ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు. అభ్యర్థులు గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి అన్ని పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టబందోబస్తును ఏర్పాటు చేయాలని మహిళా పోలీసలను కూడా నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 163-బి సిఆర్ పిసి సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక ఛీఫ్ సూపరింటిండెంట్, సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా పరీక్షా కేంద్రాలవద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ నెట్ సదుపాయం ఉండాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకొనేవిధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్.టి.సి. అధికారులను



ఆదేశించారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రంకు వెళ్లుటకు బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే 106 మంది దివ్యాంగులకు అవసరమైన స్క్రైబ్స్ ను ఏర్పాటు చేయుటలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**తప్పులు సరిదిద్దుకొనే అవకాశం ఉంది..** డిఎస్సి హాల్‌టిక్కెట్‌లో ఏమైనా చిన్నతప్పులు నమోదై ఉంటే సరిదిద్దుకొనే అవకాశం ఉందని, వాటికోసం అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ సూచించారు. ఏదైతే తప్పు నమోదయ్యిందో, దానికి సంబంధించిన ఒరిజనల్ సర్టిఫికేట్ ను చూపించి, ధ ృవీకరించిన దాని జెరాక్స్ కాపీని అందజేసి, పరీక్షా కేంద్రంవద్దే సరిచేసుకోవచ్చునని చెప్పారు. తప్పులు సరిచేయించుకొనేవారు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మహిళల అసభ్య చిత్రాలు ప్రచురించి విమర్శలపాలైన హంగేరీ దినపత్రిక

హంగేరికి చెందిన ప్రభుత్వ అనుకూల వార్తాపత్రిక 'మెట్రోపోల్' ప్రచురించిన కొన్ని ఫోటోలు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపాయి. మహిళలు పొట్టి దుస్తులు ధరించి ఉండగా, వారి అనుమతి లేకుండా, వారికి తెలియకుండా తీసిన ఫోటోలను "ఎంత పొట్టిగా ఉంటే అంత మేలు" (ది షార్టర్, ది బెటర్) అనే వివాదాస్పద శీర్షికతో ప్రచురించింది. సబ్వేలు, వీధులు వంటి బహిరంగ ప్రదేశాల్లో ఈ ఫోటోలు తీశారు. ఫ్యాషన్ విషయంలో ఇది వర్తిస్తుందని పత్రిక పేర్కొంది. అంతేకాకుండా, ఇలాంటి ఫోటోలను పంపాలంటూ పాఠకులను కోరడం, మహిళలను వస్తువులుగా చిత్రీకరిస్తోందన్న ఆరోపణలకు దారితీసింది. ఈ ఘటనపై హంగేరిలో మహిళా హక్కుల కార్యకర్తలు, పౌర సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మెట్రోపోల్' పత్రిక చర్య వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమే కాకుండా, మహిళలను అవమానించేలా ఉందని విమర్శించారు. సుమారు 50-60 మంది నిరసనకారులు పత్రిక కార్యాలయం వెలుపల 'జర్నలిజం అంటే వేధింపులు కాదు'... 'నా శరీరం వస్తువు కాదు' వంటి నినాదాలతో ప్రదర్శన నిర్వహించి, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంస్థ 'పేటెంట్ అసోసియేషన్' ఈ కథనాన్ని తీవ్రంగా ఖండించింది. ఇది "మహిళలను వస్తువులుగా చూడటం, నీచమైన లైంగిక వివక్ష" అని పేర్కొంటూ, పగటిపూట కూడా మహిళలకు రక్షణ లేదనే ప్రమాదకర సందేశాన్ని పంపుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. తమ అనుమతి లేకుండా ఫోటోలు ప్రచురించబడిన బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ప్రకటించింది. ఓ బాధితురాలు తన ఫోటో ప్రచురించిన విషయం తెలియదని, తన వస్త్రధారణ ఇతరులకు అనవసరమని, పత్రిక చర్య సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలోనూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. పత్రిక తీరుపై ప్రజలు తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**మదనపల్లి చీఫ్ బ్యూరో జూన్ 5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ సీనియర్ రాజకీయ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరుడు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి చిన్న కుమారుడు కుషల్ కుమార్ రెడ్డి, మహతి దంపతుల వివాహం బుధవారం రోజున అన్నమయ్య జిల్లా మదనపల్లిలో అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అశ్మిత్ రెడ్డి, హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది అలాగే నిన్నటి రోజున బుధవారము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆళ్లగడ్డ తాలూకా నుండి ఇరిగేల అభిమానులు మరియు జన సేన కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.

## వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమము



**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 05 (పల్లె వెలుగు )** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రభు త్వం నిర్వహిస్తున్న వనమహో త్సవం సందరరేగా ఈ రోజు (05.06.2025) దేవస్థానం లో మొక్కలు నాటబడ్డాయి. ఏనుగుల చెరువుకట్ట వద్ద నిర్వహింపబడిన ఈ మొక్కలు నాటే కార్యక్రమములో రావి, కదంబం, తెల్లమద్ది, మేడి మొదలైన మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమములో డిప్యూటి కార్యనిర్వహణాధికారిణి ఆర్. రమణమ్మ, పర్యవేక్షకురాలు శ్రీమతి కె.గిరిజామణి, ఇంఛార్జ్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి.సుబ్బారెడ్డి, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వరరెడ్డి, యస్. లోకేష్, సహాయ ఇంజనీరు సీతారమేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు. కాగా పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు క్షేత్ర పరిధిలో విస్త ృతంగా మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టబడింది. ఈ వర్షాకాలం ముగిసే లోగా క్షేత్రంలో సుమారు 3000 మొక్కలు నాటాలని నిర?యించడం జరిగింది. ముఖ్యంగా వలయ రహదారికి ఇరువైపులా, ఆరుబయలు ప్రదేశాలలో ఉద్యానవనాలలో ఈ మొక్కలు నాటబడుతున్నాయి. వీటిలో దాదాపు 30 శాతం దాకా బిల్వం, కదంబం, ఉసిరి, మేడి మొదలైన దేవతా వ ృక్షాలను నాటడం జరుగుతోంది.

## ఎస్సైగా పదోన్నతి పొందిన ఉల్లిరాముల సూరయ్య.



**కేసముద్రం, జూన్ 05(పల్లె వెలుగు :** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురానికి చెందిన ఉల్లి రాముల సూరయ్య ఎస్సైగా పదోన్నతి పొందారు. అమీనాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఉల్లిరాముల లక్ష్మి కొమురయ్య దంపతుల కుమారుడు సూరయ్య పదవ తరగతి వరకు కేసముద్రం స్టేషన్ హై స్కూల్ లో, ఇంటర్మీడియట్ ఇనుగుర్తిలో పూర్తి చేసుకుని 1989 లో కానిస్టేబుల్ గా నర్సంపేటలో విధుల్లో చేరారు. 2012లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది డోర్నకల్ లో విధులు నిర్వహించారు. 2018లో ఏఎస్ఐ పదోన్నతి పొంది మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. 2022లో అప్పటి ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవ పథకం అందుకున్నారు. ప్రస్తుతం ఎస్ఐ నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన సూరయ్యను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అభినందించారు.

## ఎంఈఓ కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఆర్సి సిబ్బంది.



**కేసముద్రం, జూన్ 05(పల్లె వెలుగు:** కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి కుమారుడి వివాహం గురువారం మహబూబాబాద్ లోని ఏబి ఫంక్షన్ హాల్ లో జరుగగా కేసముద్రం ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఈ వివాహానికి హాజరైన డీఈఓ రవీందర్ రెడ్డిని కేసముద్రం ఎంఆర్సి సిబ్బంది మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ వివాహ వేడుకల్లో ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, కంప్యూటర్ ఆపరేటర్ బిక్షపతి, ఎంఆర్సి మెసెంజర్ బానోతు బిక్షపతి, ఐఆర్పి వెంకటరమణ, ఐఆర్పి ఉపేందర్, సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.



## ఛత్తీస్ గఢ్ లో భీకర ఎన్‌కౌంటర్... మావోయిస్టు అగ్రనేత సుధాకర్ మ ృతి

మావోయిస్టు పార్టీకి మరో తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ అగ్రశ్రేణి నాయకుల్లో ఒకరైన, కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ సుధాకర్, భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు హతమైన నెల రోజుల వ్యవధిలోనే ఈ ఘటన జరగడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఇంద్రావతి టైగర్ రిజర్వ్ ప్రాంతంలో మావోయిస్టు సీనియర్ నాయకులు సమావేశమయ్యారన్న కచ్చితమైన సమాచారంతో భద్రతా దళాలు రంగంలోకి దిగాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) దళాలు సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి, గాలింపు చర్యలు చేపట్టాయి.

# 132/33 కెవి విద్యుత్ స్టేషన్ శంకుస్థాపన, భారీ బహిరంగ సభ.





### విజయవంతం చేయాలని కార్యకర్తలకు మార్కెట్ చైర్మన్ పిలుపు.

**కేసముద్రం, జూన్ 05 పల్లె వెలుగు:** ఈ నెల 10, 11 తేదీలలో కల్వల గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సప్పిడిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న 132/33 కెవి విద్యుత్ స్టేషన్ శంకుస్థాపనకు మంత్రులు, ఎంపీ, ఎంఎల్ఏ లు హాజరవుతారని మార్కెట్ చైర్మన్ తెలిపారు. గురువారం కల్వల గ్రామంలోని మార్కెట్ చైర్మన్ స్వగృహంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ స్టేషన్, బహిరంగ సభను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పేదలకు అండ అని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు పట్టాలు వస్తాయని, ఎవరు నిరుత్సాహపడవద్దని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా సంస్థ సభ్యులు రావుల మురళీ, మాజీ ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఎల్లా గౌడ్, నాయకులు గంట బాలకృష? రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, కొమ్మాల జయిందర్ రెడ్డి, పొడేటి దినేష్, ఓరుగంటి శ్రీను, ఓరుగంటి వెంకన్న, ఆరిపెల్లి గుట్టయ్య, తరాల వీరేష్, పోతరబోయిన ఉప్పలయ్య, బొడ్డు భిక్షం, మేక వెంకట్ రెడ్డి, మార్గం గంగరాజు, డొనికెని యుగంధర్, బొగ్గుల చందు, దయ్యాల యాకన్న, వేల్పుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణ ఒక్కటే మార్గం ప్రజలందరూ సహకరించాలి







**మల్కాజిగిరి పల్లె వెలుగు 05:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం"సందర్భంగా జీహెచ్ యం సి మల్కాజగిరి ఆధ్వర్యం లో కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుట జరిగినది సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద వాకర్స్ వాకర్స్ అసోసియేషన్ వారికి ప్లాస్టిక్ ద్వారా వచ్చే ప్రమాదాల గురించికు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది మరియు వాకర్స్ కు జ్యూట్ బ్యాగులు పంపిణీ,ప్లెడ్జ్ ప్రమాణం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మినీ ట్యాంక బండి నుండి మల్కాజ్గిరి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించుట జరిగినది కార్యక్రమంలో డాక్టర్ కే.మంజుల సర్కిల్ ఉపవైద్యాధికారిని మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉపయోగము వలన ప్రమాదాలు పొంచి ఉన్నాయని తెలిపినారు, ప్లాస్టిక్ మహం మారిని తరిమి వేయుటకు ప్రజలు సహకరించాలని వాటి వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తక్కువ చేయాలని కోరినారు, మరియు ప్లాస్టిక్ ద్వారా కాలుష్యం భూమి నీరు ఆకాశం వాయువు వివిధ రకాలుగా కాలుష్యం జరిగి ప్రజలు క్యాన్సర్ వ్యాధుల బారిన పడుతున్నారని అందుకు ప్లాస్టిక్ నివారణ ఒక్కటే మార్గమని మనిషి ఎన్నో వ్యాధులకు గురి అవుతున్నట్లు అందుకు ప్లాస్టికు నిర్మూలించటం అని తెలిపినారు సింగల్ యూస్ ప్లాస్టిక్ అహరం ద్వారా స్వీకరించిన ఆవులు గేదెలు మేకలు క్యాన్సర్ వ్యాధికి బారిన పడుతున్నాయని తెలిపినారు, ప్లాస్టిక్ ని వేరు చేసి ఆహార పదార్థాలలో కలవ కుండా తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి స్వఛ ఆటో టిప్పర్కు అందించినచో ప్రమాదాలను కొంచెం మేరకు నివారించవచ్చునని తెలిపినారు కార్యక్రమంలో శ్రీనివాస శానిటరీ సూపర్వైజర్ గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తున్నదని ప్రతి జీవి మనుగడకు ప్లాస్టిక్ ఒక సవాలుగా మారిందన్నారు, ప్లాస్టిక్ పూర్తిగా తగ్గించినచో జంతు జీవాలు మరియు మనుషులకు ఎటువంటి హాని జరగదని అందుకు ప్రజలు స్వఛరేదంగా ప్లాస్టిక్ ఉపయోగాలను తగ్గించాలని కోరినారు. సర్కిల్ 28 మల్కాజిగిరి జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ పై వినూత్నంగా అవగాహన కల్పించుటకు మహాత్మా గాంధీ మరియు ప్లాస్టిక్ భూతం అనే వేషధారణ లతో ర్యాలీ నిర్వహించుట అవగాహన కల్పించుట జరిగినది. సఫిల్ గూడ నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించుట జరిగినది. మనమంతా మహాత్ముని బాటలో నడిచి ప్లాస్టిక్ నిర్మూలించాలని అందుకు ప్రతిజ్ఞ కూడా చేయుట జరిగినది. మహాత్మా గాంధీ మరియు ప్లాస్టిక్ భూతం వేషధారణ ప్రజలను ఆకట్టుకున్నాయి మహాత్మునితో ప్రజలు స్వతహాగా సెల్ఫీ ఫోటోలు దిగడం ప్రతిజ్ఞ చేయడం జరిగినది. కార్యక్రమంలో శ్రీమతి డాక్టర్ కె.మంజుల వైద్య అధికారిణి శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్, మరియు జవాన్ యాదగిరి వసంత నరేందర్ బాలమణి ఊర్మిళ లక్ష్మీబయి గోవిందమ్మ శ్రీశైలం ఎస్ఎఫ్ఏ లు సడిల్ గూడ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనినారు.

# యోగ స్ఫూర్తితో వికసించిన ప్రముఖ పుణ్యక్షేత్రం పట్టిసీమ



### గోదావరి తీరంలో యోగాంధ్ర యోగతో రుగ్మతలకు దూరం మానసిక ఉల్లాసం ఉత్సాహంగా యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి., పోలవరం ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్

**ఏలూరుపోలవరం, చీఫ్ బ్యూరో జూన్,5: పల్లె వెలుగు** జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన పట్టిసీమ యోగ సూర్తితో వికసించింది. పట్టిసీమ గోదావరి తీరంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం, మధ్యలో గోదావరి ప్రశాంత వాతావరణంలో గురువారం ఉదయం గోదావరి సాక్షిగా, సూర్యోదయ ఉషస్సుల మధ్య శరీరం, మనస్సు, శ్వాసలు ఏకమైన పవిత్ర క్షణాలలో సుమారు వెయ్యి మంది పాల్గొని సామూహిక యోగాసనాలు నిర్వహించారు. ప్రకృతితో పరమాత్మను అనుసంధానించే యోగ సాధనతో గోదావరి తీరం నీలికాంతులతో నిండిపోయింది. పోలవరం మండలం పట్టిసీమ అవుట్ పాల్ స్లూయిజ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారులి . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లా జాయింటు కలెక్టరు పి. ధాత్రిరెడ్డి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు,ఐటిడిఎ పివో కె.రాములు నాయక్, ఆర్డీవో ఎమ్.వి. రమణ వివిధ శాఖలజిల్లాఅధికారులు ,యువకులు,విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి దైనందిత జీవితంలో యోగ ఒక భాగం కావాలని పేర్కొన్నారు. గత నెల 21 నుండి జిల్లా అంతటా యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గౌరవ ప్రధానమంత్రి, మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల పిలుపు మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా అంతటా యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నా మన్నారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి వరకు యోగ ప్రాముఖ్యతను గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ రోజు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కలెక్టరు అభినందనలు తెలిపారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ యోగ చేయడం వలన మానవ శరీరంలోని అన్ని అవయవాలు ఆరోగ్యవంతంగా పనిచేస్తాయన్నారు.నిత్యం యోగ చేసేవారు ఆరోగ్యంగా దృఢత్వంగా ఉంటారన్నారు. మానసిక ఒత్తిడిని జయించేలా ప్రతీఒక్కరూ యోగ చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ కె.పి.యస్. కిషోర్ మాట్లాడుతూలి రోజువారీ దైనందిన జీవితంలో ప్రతీ ఒక్కరూ ఎంతో కొంత మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని, దాని నుండి బయటపడడానికి యోగ సాధన మంచి మార్గమని ఆయన పేర్కొన్నారు.యోగతో రుగ్మతలకు దూరం కావచ్చన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సచివాలయ,వార్డు ప్రజలు అందరికీ యోగ గురించి శిక్షణ, అవగాహన కల్పిస్తున్నామని, అందులో భాగంగానే ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఇంతవరకు 7,40,800 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నా రన్నారు. వీరికి శిక్షణ అందించేందుకు 6,104 మంది శిక్షకులను నియమించా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంతటా పండుగ వాతావరణంలో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యు.వి. రమణ, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీశుభం, డిఆర్డిఏ పిడి ఆర్. విజయ రాజు, జిల్లా ఆయుష్ అధికారి కె.రాణి, జిల్లా పర్యటన శాఖ మేనేజరు యస్.పట్టాభి రామన్, తహశీల్దార్ సాయిరాజు, ఎపిడిఒ శ్రీనివాసబాబు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదు.

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య.




**నందికొట్కూరు జూన్ 5 ( పల్లె వెలుగు** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని , ప్రజల తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులను సంప్రదించినప్పుడు వారి సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదని, నాణ్యమైన పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులను ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆదేశించారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయం నందు వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగుతుందన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. సమస్యలను ప్రజలు విన్నవించినప్పుడు అధికారులు కాలయాపన నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గత కొన్ని సంవత్సరాలుగా తరతరాలుగా మద్ది గట్ల పొలిమేరకు చెందిన రైతులు తమ అనుభంలో ఉంటూ సాగు చేసుకుంటున్న పొలాలకు పట్టాలు మంజూరు చేయాలని దళిత సామాజిక వర్గానికి చెందిన రైతులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ, మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవం మొక్కలు కార్యక్రమం



**నందవరం పల్లె వెలుగు జూన్ 5** నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా కనకవీడు గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో టీడీపీ నాయకుడు డబ్బా ఈరన్న ఆధ్వర్యంలో మొక్కలు నాటారు టీడీపీ నాయకుడు డబ్బా ఈరన్న మాట్లాడతూ మొక్కలు నాటడం వలన ప్రకృతికి తోడుపాటు అవుతదని అదేవిదంగా వాతావరణం కాలుష్యం కాకుండ ఉంటుందని చెప్పడం జరిగింది మొక్క ప్రతి మనిషికి. పక్షులుకు. నీడను ఇస్తదని చెప్పడం జరిగింది , ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రామారావు, వెలేారే అసిస్టెంట్ అఖిల్ రాజ్, లక్ష్మన్న ఈరన్న డీలర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనగేశ్వర రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 5** ఎమ్మిగనూరు పట్టణం 31వ వార్డు సోమప్ప నగర్‌లో టీడీపీ కార్యకర్త వివాహానికి హాజరైన ఎమ్మెల్యే , అనంతరం కడివెల్ల గ్రామంలో ఎంపీటీసీ హనుమంతు అన్న (చన్నప్ప) కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. అదే గ్రామంలోని ఎస్సీ కాలనీలో %ూా.దీ.వీ% చర్చ్ ప్రాంగణంలో జరిగిన జయన్న కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. వీర శైవ లింగాయత్ కళ్యాణమండపం ఎమ్మెల్యే స్వగృహంలో పూజా కార్యక్రమాలు నిర్వహించే పూజారి తమ్ముని వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. నందవరం గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో గాజులదిన్నె వారి కుటుంబ వివాహం, నాగలదిన్నెలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ధర్మపురం బోడి స్వామి బావమరిది కుమారుడు ఈ కార్యక్రమంలో నందవరం మండలం క్లస్టర్ ఇంచార్జి కాసిం వలి, జబ్బర్, వీరేష్ పాల్గొన్నారు

# సీఐతో వాగ్వాదం, పోలీస్ కేసుపై అంబటి రాంబాబు రియాక్షన్

తనపై పోలీసులు కేసు నమోదు చేయడం, కొన్ని మీడియా సంస్థలు దీనిపై వక్రీకరించిన కథనాలు ప్రసారం చేయడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ పరిణామాల వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారు. తనను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. బుధవారం నాడు తన ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారని, తనను కలవడానికి వచ్చే కార్యకర్తలను భయపెట్టే ప్రయత్నం చేశారని అంబటి రాంబాబు ఆరోపించారు. తాను బయటకు వెళుతుండగా జేకేసీ కళాశాల సమీపంలో పోలీసులు తనను అడ్డుకున్నారని, ఈ క్రమంలో పట్టాభిపురం సీఐతో వాగ్వాదం జరిగిందని తెలిపారు. అయితే, ఈ ఘటన గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగినట్లు కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేశాయని ఆయన విమర్శించారు. "ఈనాడు పత్రిక అయితే దుంప తెగ, ఎంత దౌరాగ్యమైన స్టాండర్డ్సకు దిగజారిందంటే, నేను కలెక్టరేట్ వద్ద దౌర్జన్యం చేశానని ఫ్లాష్ న్యూస్ ఇచ్చింది. నేను ప్రతినిధి బృందంతో వెళుతుంటే అడ్డుకున్నది పోలీసులే...

# సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అనారోగ్యంతో మృతి

**సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ భూక్యా సునీల్ గారి మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి గారు...**



ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు జూన్ 5 : ములుగు మండలంలోని కోడిశాల కుంట గ్రామానికి చెందిన ములుగు జిల్లా సాక్షి స్టాఫ్ రిపోర్టర్ భూక్యా సునీల్ గారు లివర్ ప్రాబ్లం తో నిన్న రాత్రి చనిపోయిన అతని మరణ వార్త విని మమ్మల్ని ఎంతోగాను కలిచి వేసింది అని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జెడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి గారు ఆవేదన వ్యక్తం చేశారు.. గత పది సంవత్సరాల నుంచి సాక్షి దినపత్రికలో పని చేస్తూ ప్రజల యొక్క ఆదరణ అభిమానాలు పొందారు. మృదువు స్వభావం గల వ్యక్తి. ప్రతి ఒక్కరినీ కలుపుకపోయే వ్యక్తిత్వం. మంచికి మారుపేరు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మళ్లీ కొన్ని రోజుల తర్వాత ఆరోగ్యం కుదుట పడి పత్రిక రంగంలో పనిచేస్తూ మళ్లీ లివర్ ప్రాబ్లం ఏర్పడగా ఆస్పత్రికి తీసుకపోతుండగా హఠాత్తుగా చనిపోవడం జరిగిందని ఈ వార్త విని దిగ్భ్రాంతి లోనయ్యానని బడే నాగజ్యోతి గారు ఆవేదన వ్యక్తం చేశారు. మీ జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోలేనివి.. భౌతికంగా మీరు లేకపోయినా, అవి ఎప్పుడు మాతో ఉంటాయి అని అన్నారు మిమ్మల్ని కోల్పోయామన్న వార్త నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది.. మీకు మీకుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీ కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు... వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం ముక్కలు పెంపకం కార్యక్రమం.



నంద్యాల జిల్లా గడివేముల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొక్కలు నాటడం వలన పర్యావరణం రైతులకు వర్షాలు కురవడం ఎంతో లాభాదేకరంగా ఉంటుంది వాతావరణం కూడా ప్రజలకు సహకరించి ఎంతో మొక్కలు మేలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వై.రమణమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు జమ్మి చెట్టు సంజీవ రెడ్డి, దేశం రమణారెడ్డి, యువ నాయకులు దేశం శివ నాగిరెడ్డి, నాగన్న మరియు ఈఓఆర్డి, పంచాయతీ సెక్రటరీ, ఈ మౌలాలి గ్రామ నాయకులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ వృక్షలను మనం కాపాడితే వృక్షాలు మనల్ని కాపాడతాయి అన్నారు. అందరు ఈ కార్యక్రమంలో భాగస్వాములయి తమ వంతు గా మొక్కల్ని నాటి పర్యావరణాన్ని కాపాడి భావి తరాల మనుగడ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**అటవీ శాఖ అధికారి పోలం నరేందర్ మండలంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం మండల కేంద్రం నుండి మేడారం వరకు బైక్ ర్యాలీ**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 5: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తాడ్వాయి వన్యప్రాణి విభాగం అటవీశాఖ అధికారి పోలం నరేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రతి దుకాణంలో, కిరాణం షాపులలో ప్లాస్టిక్ వాడకం, వాటి నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నుండి మేడారం వరకు 20 కిలోమీటర్లు బైక్ ర్యాలీ నిర్వహించారు. తాడ్వాయి టూ మేడారం మార్గమధ్యలో రోడ్డు కు ఇరువైపుల జాతర కు వచ్చే భక్తులు తిని పడేసిన వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ కవర్లు, సీసాలను తొలగించారు. మేడారానికి వచ్చిన సందర్శకులకు ప్లాస్టిక్ ని నిషేధిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదాం అని దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి విభాగం అటవీశాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ) పోలం నరేందర్ మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరుగుతున్న క్రమంలో చెట్లు నాటడమే అందుకు పరిష్కారం అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. మొక్కలే జీవకోటికి ప్రాణాధారం అని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. అడవులు విపరీతంగా పెరిగితేనే పర్యావరణం రక్షించబడి వర్షాలు బాగా కురుస్తాయి అన్నారు. వాతావరణం లోని ఓజోన్ పొర దెబ్బతినకుండా జీవకోటి రక్షణకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కృష్ణవేణి, సెక్షన్ ఆఫీసర్లు లింగా నాయక్, స్వరూప, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని టెరిటోరియల్ విభాగానికి చెందిన ఎఫ్ఆర్ఓ కోట సత్యయ్య ఆధ్వర్యంలో కూడా ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులుగా బుట్టా ప్రతుల్ నియామకం వైయస్సార్ నాయకులు అభినందనలు



నందవరం పల్లె వెలుగు జూన్ 5 వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులుగా బుట్టా ప్రతుల్ నియమితులైన సందర్భంగా, ఎమ్మిగనూరు పట్టణ శిల్పా ఎస్టేట్లోని పార్టీ కార్యాలయంలో నందవరం మండల కన్వీనర్ శ్రీ జే. శివారెడ్డి గౌడ్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరుపాక్షి రెడ్డి తదితరులు ఆయనకు శాలువ కప్పి, పూలమాలలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందిస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నందవరం మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర యువజన విభాగానికి బుట్టా ప్రతుల్ వంటి యువ, దినదిన ప్రగతిశీల నాయకుడి నాయకత్వం దక్కడం పార్టీకి దోహదం చేయనుందని అభిప్రాయపడ్డారు. ఆయన నియామకం ద్వారా యువతలో మరింత జోష్ నింపబడుతుందని, పార్టీ బలోపేతానికి ఇది మైలురాయిగా నిలవనుందని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ.. అందరి బాధ్యత

### జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ తాడ్వాయిలో భారీ ర్యాలీ



ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 5 : ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మేడారం రోడ్డు ఆర్చ్ గేటు వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిపిఓ దేవరాజు మాట్లాడుతూ ప్రకృతి కన్నతల్లి లాంటిది అన్నారు. దానిని కాపాడుకోవడం సామాజిక బాధ్యత అని చెప్పారు. పర్యావరణాన్ని రక్షించుకుంటేనే భావితరాలకు మనుగడ ఉంటుందని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ని నిషేధించాలన్నారు. ప్లాస్టిక్ తో పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత లో భాగంగా రోడ్లకు ఇరువైపులా కొన్ని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన వాణి, ఎంపీ ఓ శ్రీధర్ రావు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ పార్క్ ఎన్కౌంటర్ పై

### ఐజీ పి. సుందర్ రాజ్ కీలక ప్రకటన



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 5 : ఛత్తీస్ గఢ్ అడవుల్లో ఈ ఉదయం నుంచి కొనసాగుతున్న ఎన్కౌంటర్ ఘటనపై బస్తర్ ఐజీ పి. సుందర్ రాజ్ కీలక ప్రకటన విడుదల చేశారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన సీనియర్ కేడర్ కదలికలపై నిఘా వర్గాల ద్వారా సమాచారం అందినట్లు చెప్పారు. మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు గౌతమ్,అలియాస్ సుధాకర్, తెలంగాణా రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు పాపారావులతోపాటు మరికొందరు సాయుధ మావోయిస్టు కేడర్ ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు ఐజీ పేర్కొన్నారు. దీంతో నక్సల్స్ ఆపరేషన్ కోసం ఎస్టీఎఫ్, డీఆర్జీ, కోబ్రా భద్రతా బలగాలతో ఉమ్మడి టీంను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయా విభాగాలకు చెందిన భద్రతా బలగాలు బీజాపూర్ లోని నేషనల్ పార్క్ ప్రాంతంలో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆపరేషన్ లో భద్రతా బలగాలు భారీ విజయం సాధించే అవకాశం ఉన్నట్లు ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయని ఐజీ పేర్కొన్నారు. నక్సల్స్ కోసం గాలింపు చర్యలు ప్రస్తుతం ఇంకా కొనసాగుతున్నాయని, ఆపరేషన్ ఫలితాలు సరైన సమయంలో అధికారికంగా వెల్లడిస్తామని ఐజీ సుందర్ రాజ్ వివరించారు.

## వివాహ వేడుకలలో వైఎస్ఆర్ నాయకులు



నందవరం పల్లె వెలుగు జూన్ 5 నందవరం మండలం హాలహర్వికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి తమ్ముడు శ్రీ కె.ఆర్. విష్ణువర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుక ఎమ్మిగనూరు పట్టణంలోని విశాల గార్డెన్ నందు ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి పలువురు పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వివాహ మహోత్సవానికి రాష్ట్ర రైతు విభాగ అధికార ప్రతినిధి కె. లక్ష్మీనారాయణ రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి ,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్ నందవరం మండల కన్వీనర్ జే. శివారెడ్డి గౌడ్ ప్రత్యేకంగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైయస్సార్ పార్టీ కుటుంబంలో ఈ సంతోషదాయకమైన కార్యక్రమం జరగడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు. వధూవరులు సఖ్యసంపన్నమైన, ఆనందభరితమైన దాంపత్య జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నేతలు తమ మేలు మాటలు తెలిపారు.

## బీజాపూర్ అడవుల్లో ఎదురు కాల్పులు





తెలుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 5: చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో గురువారం ఉదయం మరో భారీ ఎన్కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. ఈ ఎన్కౌం టర్లో పలువురు మావో యిస్టులు మృతి చెందినట్లు సమాచారం. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు.. ఆ ప్రాంతానికి చేరుకొని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో భద్రత బలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. అవి ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఎన్కౌంటర్లో పలువురు మావోయిస్టులు మృతి చెందినట్లు భద్రతా బలగాలు చెబుతున్నాయి. వారిలో అగ్రనేత ఉన్నట్లు సమాచారం ఈ ఘటన స్థలంలో అగ్రనేత మృతదేహంతోపాటు కొన్ని ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చినాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది. అందులోభాగంగా ఛత్తీస్గఢ్లో జరిగిన పలు ఎన్కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మృతి చెందారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య

జగిత్యాల టౌన్: ( పల్లె వెలుగు జూన్ 05: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి కోల రాజేశంగౌడ్- మల్లీశ్వరి దంపతుల ప్రథమ పుత్రుడు సాయిచందన్ గౌడ్- నర్మద వివాహం పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య హాజరై నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీ భవ, శతాధవంత భవతి అని అక్షింతలు వేసి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రభాస్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మీడియా కన్వీనర్ రాచర్ల వేణు, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చేకూట శేఖర్, ఉపాధ్యక్షులు వేర్నెళ్ల శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎనగందుల గణేష్, జిల్లా ప్రచార కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గుగ్గిళ్ళ సత్యనారాయణ, జగిత్యాల మండల ప్రధాన కార్యదర్శి మ్యాన మధు, జగిత్యాల టౌన్ ఉపాధ్యక్షులు భోగ రాము,జగిత్యాల టౌన్ ప్రధాన కార్యదర్శి టి అరవింద కుమార్,కొడిమ్యాల మండల అధ్యక్షులు చెన్న దేవేందర్, మండల ఉపాధ్యక్షులు కట్టెకోల రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పు ఐలయ్య, కరీంనగర్ పట్టణ నాయకులు అసద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## మద్రాస్ హైకోర్టులో హీరో విశాల్ కు ఎదురుదెబ్బ



ప్రముఖ తమిళ నటుడు విశాల్కు మద్రాస్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్కు రూ.21 కోట్లను 30 శాతం వడ్డీతో సహా చెల్లించాలని కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. గత కొంతకాలంగా విశాల్కు, లైకా ప్రొడక్షన్స్కు మధ్య నడుస్తున్న ఆర్థిక వివాదంలో ఈ తీర్పు కీలక పరిణామంగా మారింది. వివరాల్లోకి వెళితే, విశాల్ 2016లో తన 'మరుదు' సినిమా నిర్మాణం కోసం లైకా ప్రొడక్షన్స్ నుంచి రూ.15 కోట్ల ఆర్థిక సహాయం తీసుకున్నారు. ఈ మొత్తానికి 30 శాతం వడ్డీ చెల్లించేలా ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఆ తర్వాత విశాల్ తన మరో చిత్రం 'వీరమే వాగై సూడుమ్' సినిమా హక్కులను వేరొక సంస్థకు విక్రయించారు. ఇది తమ మధ్య కుదిరిన ఒప్పందానికి విరుద్ధమని లైకా ప్రొడక్షన్స్ ఆరోపించింది. తమకు రావాల్సిన బాకీ చెల్లించకుండా, ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ సినిమా హక్కులను వేరేవారికి అమ్మడంపై లైకా ప్రొడక్షన్స్ సంస్థ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్పై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం, విశాల్ చర్యలను ఒప్పంద ఉల్లంఘనగా పరిగణించింది. విశాల్ వైఖరిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కోర్టు, అసలు మొత్తం రూ.15 కోట్లతో పాటు, వడ్డీ కలిపి మొత్తం రూ.21 కోట్లను లైకా ప్రొడక్షన్స్కు చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు విశాల్కు ఆర్థికంగా పెద్ద దెబ్బ అని సినీ వర్గాలు అంటున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com